THE ANDHRA PATRIKA-MADRAS

నైజాము రెండవ కోడలుకు విడాకులు

—2 వ పేజీ

ఆంధ్రపత్రిక

కమ్యూనిస్టులకు విదేశీయుల సహాయం గురించి ముఖ్యమంత్రి ఉద్ఘాటన

—4 వ పేజీ

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 202 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. శనివారం 25-10-1952 వెల 1 అణా. హోలీ 0-1-2.

మూడు అరకల వ్యవసాయానికి మించిన భూమి వుండకూడదు

విశాఖపట్నంలో నూనెపరిశుద్ధి కర్మాగార స్థాపనకు కాల్టెక్స్ కంపెనీ నిర్ణయం

కేంద్రప్రభుత్వ ఉత్పత్తిశాఖామంత్రి కె.సి. రెడ్డిప్రకటన:

1954 లో పని ప్రారంభం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, అక్టోబరు 23: అమెరికన్ కాల్టెక్స్ కంపెనీవారు, తమ, నూనె పరిశుద్ధి కర్మాగారాన్ని విశాఖపట్నంలోనే యేర్పాటు చేయదలిచారనీ, తూర్పు కోస్తాలోకెల్లా యిదే అనుకూలమైన ప్రదేశంగా వారికి తోచిందని, కేంద్రప్రభుత్వ ఉత్పత్తిశాఖామంత్రి కె. సి. రెడ్డిగారు, యివాళ యిక్కడ మా విలేఖరితో చెప్పారు.

ఈ విషయంలో మరికొంత చర్చ జరిపి, ఒడంబడికపై సంతకం పెట్టడానికి కంపెనీ ప్రతినిధులు వచ్చేసంవత్సరారంభంలో భారతదేశం రానున్నారు. భారత ప్రభుత్వ ఉత్పత్తి శాఖాకార్యదర్శి సి. సి. దేశాయి, ఈ వెలాఖరున అమెరికాకు బయలుదేరి వెడుతున్నారు. నూనె పరిశుద్ధి కర్మాగారస్థాపనకు సంబంధించిన వివరముపై అక్కడ కాల్టెక్సు కంపెనీ ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతారు. ఇతరములైన ఒప్పందాలేవో ఉండడం చేత కాల్టెక్సు కంపెనీవారు ఈ కర్మాగారాన్ని యేర్పాటు చేయుటకు 1955 లో పని ప్రారంభించాలని మొదట అనుకున్నారుగాని, దీనిని త్వరలో యేర్పాటుచేయడం మంచిదని భారత ప్రభుత్వం తమ అభిమతాన్ని తెలుపుటవల్ల, 1954 లో నే పని ప్రారంభించుటకు అంగీకరించారు.

కారు ప్రమాదానికి భారతప్రభుత్వం పైదావా

బొంబాయిహైకోర్టు తీర్పు

బొంబాయి, అక్టోబరు 23: మిలటరీ కారు ఒకటి తన కారును ఢీకొన్నందువల్ల కల్గిన ప్రమాదానికి పరిహారంగా డా॥ జె. ఏ. డి. డిసోజా ఇండియా ప్రభుత్వంమీద 50 వేల రూపాయలకుగాను వేసిన దావాను బొంబాయిహైకోర్టులో న్యాయమూర్తి పా నేడు కొట్టివేసారు.

ఈ కేసును కొట్టివేస్తూ యిచ్చిన తీర్పులో న్యాయమూర్తి పా తూర్పు ఇండియా కంపెనీ పరిపాలనాటి దాకా వెళ్ళి, ఎన్నో దృష్టాంతాలను చూపి, ఈ కేసులో పసలేదని చెప్పారు. తూర్పు ఇండియా కంపెనీమీద 1858 పూర్వం ఇట్టిదావాను వేసే వీలు వుందా? లేదా? అన్నది తేలితేనే గాని, ఇది తేలదు. దాన్నిగూర్చి పరిశీలిస్తే ఆ కంపెనీమీద అప్పుడు దావా వేసేఅధికారం ఎవ్వరికీ లేదు. అదీ కాక, ఒక సైనికుడు రాజ్యధర్మాన్ని నెరవేరుస్తున్నప్పుడు, ఏది జరిగినా ఇట్టిదావా వేసేందుకు వీలులేదు. ఇప్పుడు ఆ సైనికుడు మిలటరీ-రీని నడుపుతున్నాడు. అది రాజ్యధర్మం. ఈ అన్నింటికి ఈ దావాలో పాయింటు ఏమీ లేదని తేలిపోతున్నది అని న్యాయమూర్తి అన్నారు.

సైన్యాలు బ్రిటిష్ రాంకులు

మంత్రి పై వలస మంత్రి ప్రకటన

లండన్, అక్టోబర్ 24: బ్రిటిష్ కు రవాణా నౌక 'రెగియో' నిన్న త్రి ఇక్కడికి సమీపంలో ఉన్న మామాసుస్తానుంచి నూయజ్ ప్రాంతానికి రేగిన రకం టాంకులనూ, లారీలనూ తీసుకుని బయలుదేరింది. అక్కడ శకటాలన్నీ కెన్యాకు పంపబడ్డందువల్ల, ఆ భాగాని భర్తీచేయటానికి ఇది జరుగుతున్నది.

మొన్నరాత్రి హత్యచేయబడ్డ ఆఫ్రికన్ నాయకుడు డ్రేరీ హత్యసంబంధంలో బ్రిటిష్ సైనికులు నిన్న చాలా మంది ఆఫ్రికన్లను అరెస్టు చేశారు.

బ్రిటిష్ సైనికుల గస్తీ చర్యలు ఎక్కువ చేయబడినవి.

నిన్న సైప్రోలోని యూరపియన్ లందరికీ దస్కత్ లేని సైక్లోస్టయిల్ వుత్తరాలు వచ్చినవి. "ఓ తెల్లజాతి హంతకులారా! ఈ నాడు మీరు మమ్మల్ని హత్యచేస్తున్నట్లే, మేము మిమ్మల్ని కూడా హతమార్చగలమని నవఆఫ్రికావాణి మిమ్మల్ని హెచ్చరిస్తున్నది" అని ఆ లేఖల్లో వ్రాయబడి ఉన్నది.

బ్రిటిష్ వలసమంత్రి లిటిల్‌టన్ లండన్‌లో పరిస్థితులు చాలా తీవ్రంగా నున్నాయనీ, తాను అక్కడికి వెడుతున్నాననీ నిన్న తెలియజేశారు. నా పరసారాష్ట్రాల్ స్వాకా, యు గాండా 22 వ తేదీన విచారించే నిమిత్తం ఒక రాయల్ కమిషన్‌ను పంపుతున్నది. ఇందులో కామన్వెల్త్ దేశాలనుంచి సాధ్యమైనంతమంది ఆఫ్రికన్‌లనూ, ఆసియనులనూ చేర్చుకోవాలని పార్లమెంటు లేబర్ సభ్యులు మిసెస్ ఐరిన్ వైట్ సూచించింది. ఈ సలహాను దృష్టిలో పెట్టుకుంటానని ఆయన అన్నారు.

డ్రైడాక్ నిర్మాణానికి కేంద్రప్రభుత్వ సంకల్పం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, అక్టోబరు 23: విశాఖపోర్టు నిర్మాణ పరిశ్రమలో పనిలేక ఉరికేకున్న వేలాది కార్మికులకు పని కల్పించేందుకు, చాలా ఎత్తున డ్రైడాక్ నిర్మించుటకు భారత ప్రభుత్వం సంకల్పించిందని, ఉత్పత్తిశాఖామంత్రి కె. సి. రెడ్డిగారు, నేడిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో వెల్లడించారు.

నౌకానిర్మాణ పరిశ్రమలో ఎంత మంది కార్మికులుపనిలేకుండా వున్నదీ, మంత్రిగారు తెలుసుకొన్నారు. డ్రైడాక్ లేకపోవడంవల్లనే యింత మంది కార్మికులు యిప్పుడు నిరుద్యోగులుగా వుండవలసి వచ్చిందని, నౌకా నిర్మాణ పరిశ్రమ విస్తరణలో భాగంగా, దీన్ని నిర్మించే యెడల, యీ కార్మికుల సమస్య తీరిపోగలదని, యిది నిర్మింపబడవలసినదేనా, నౌకా పరిశ్రమ ఆర్థిక పరిస్థితి అభివృద్ధికోగల అవకాశం తక్కువనిలోగడ గోపాలస్వామి అయ్యంగారు అన్న మాటలను, యీ సందర్భంలో కె. సి. రెడ్డిగారు ఉదహరించారు. రైల్వే, రవాణా శాఖలకు మంత్రిగా వున్నప్పుడు గోపాలస్వామి అయ్యంగారు, యీడాక్ నిర్మాణం విషయంలో వాగ్దానం చేసి వున్నారు గూడా. డ్రైడాక్ నిర్మాణం చాలా ముఖ్యమని తమ అభిప్రాయపడుతున్నట్లు రెడ్డిగారు చెప్పారు. "యిది నిర్మింపబడినట్లయితే, నౌకా నిర్మాణమునకు సంబంధించిన సమస్యలు కొంతవరకు పరిష్కారమవడమేగాక, యిప్పుడు పనిలేకుండా వున్న కార్మికులకు పని కల్పించడం సాధ్యమవుతుంది. అదీగాక, యీడాక్ నిర్మాణం లాభసాటియేనా అని ఆలోచించినప్పటికీ, మరమ్మత్తులు వగైరాల నిమిత్తం నౌకలను కలకత్తాకు పంపడానికి అయే ఖర్చు, ప్రభుత్వం, యిచ్చే సబ్సిడీ వగైరా అన్నీ ఆదా అవుతవి. ఈడాక్ నిర్మించడంవల్ల మిగతా ఖర్చులుగూడా తగ్గుతవి.

ప్రస్తుతం, నౌకాపరిశ్రమలో, ఇంతమంది కూలీలకు పనిలేకుండా పోవడానికి ముఖ్యకారణం, యిప్పుడు పరిమితంగా నిర్మిస్తున్న నౌకల పనికి గూడా కావలసినంత ఉక్కు లభించకపోవడమే. ఇంతక్రితం కీలు వేయబడిన రెండు నౌకలకున్నూ, హిందూస్థాన్ నౌకాపరిశ్రమకు అర్పణచేయబడిన ఏడేసి వేల టన్నుల పరిమాణంగల రెండు నౌకలకున్నూ, తదితర చిన్న నౌకలకున్న పాక్యమైనంతవరకూ, యీ దేశంలోనే సేకరించవలసిన ఉక్కును సేకరించుటకు శతధా ప్రయత్నిస్తాము. కావలసినంతగా యిక్కడ దొరకని పక్షంలో, మూడేండ్లు, లేక ఐదేండ్లు ప్రణాళికను యేర్పరచుకొని, విదేశాలనుండి ఉక్కు దిగుమతి చేసుకొనిన సంస్థలు యేర్పాటుకావాలి. పరస్పర సహకారాన్ని అభివృద్ధిచేసే క్రమంగా గ్రామాలలో సేద్యంఅంతకో ఆపరేటివ్ లనిరూపంగా జరిగేటట్టు చూడాలి. ఏగ్రామంలోనైనా అత్యధిక సంఖ్యాతులు ఐచ్ఛికంగా యిట్టి సహకార వ్యవసాయ విధానానికి అంగీకరించేట్టయితే, ఆ గ్రామపంచాయితీకి ఆ విధంగా వ్యవసాయాన్ని నిర్వహించే అధికారాన్ని దఖలుపరుస్తూ ప్రభుత్వం శాసనం చెయ్యాలి.

ప్లానింగ్ కమిషన్ తుది ముసాయిదాలో సూచనలు

భూమిని కౌలుకివ్వడం గ్రామ పంచాయితీల ద్వారా జరగాలి

కట్టుబడిఫలసాయంలోనాల్గోవంతు మించరాదు

న్యూఢిల్లీ, అక్టోబరు 23: పంచవర్ష ప్రణాళిక తుది ముసాయిదాలో ప్లానింగు కమిషన్‌వారు ఇతర విషయాలతోపాటు ప్రభుత్వం అనుసరించవలసిన భూమి విధానాన్ని కూడా నిర్దేశించారు. వారు సూచించిన భూమి సంస్కరణల స్వరూపం ఈ విధంగా వున్నట్లు తెలుస్తున్నది.

ఒక సాధారణ కుటుంబం స్వయంగా కృషిచేసి వ్యవసాయం చేయతగ్గ భూమిమేర యెంతో అంతకు 3 రెట్లకు మించి ఎవరికిగాని భూమి ఉండకూడదని కమిషన్ నిర్ణయించింది. అనగా మూడు కౌండ్ల (అరకల) వ్యవసాయభూమికి మించి ఉండరూడదు.

ఇక జమీందార్ల నష్టపరిహారం విషయంలో కొంతకాలంవరకు నూర్పుకూడానికి వీలులేనిపద్ధతిని బాండ్లద్వారా ఈపరిహారం చెలించాలనే ప్రతిపాదన ఒకటివుంది. ఈబాండ్లతో ఆజమీందార్లు ప్రభుత్వ అభివృద్ధి పథకాలలో షేర్లు కొనుక్కోవచ్చు. అంతేగాని ఇతరవాటిని వినియోగించుకొనేందుకు వీలుండదు.

ఆయా ప్రతిపాదనయొక్క యుక్తాయుక్తతలను పరిశీలించేనిమిత్తం ప్రభుత్వము నిపుణులతో కూడిన సంస్థాన్ని ఒకదానిని నియమించాలని కమిషన్ సిఫారసు చేసింది. 1953 లో దేశం అంతటా కమతాలనుగురించిన సెన్సస్ అనగా ఒక్కొక్క భూస్వామిక్రింద ఎంతపొలంవుంది, ఆపొలం ఏవిధంగా సంపాదించి అవుతూవచ్చింది ఈమొదలైన వివరాలను సేకరించాలి. గ్రామాలలో రెవిన్యూ రికార్డులు మొదలైనవి తప్పనిసరిగా వ్రాయించటం, రెవిన్యూశాఖను సంస్కరించటం అవసరం.

భూమివిధానాన్ని అమలు జరపటంలో రాష్ట్రప్రభుత్వాలు కేంద్రప్రభుత్వమూ సన్నిహితంగా సహకరించుకోవాలి. ఇందుకుగాను కేంద్రప్రభుత్వ కార్యాలయంలో భూమి సంస్కరణల నిర్వహణసంస్థఅంటూఒక ప్రత్యేకశాఖను ఏర్పాటు చేయాలని గూడా కమిషన్ సూచించింది. ఎవరుగాని ఘనానా గరిష్టపరిమితికి మించి భూమిని సంపాదించకూడదని రాష్ట్రప్రభుత్వాలు శాసనాలు చేయాలి. కవులుకిచ్చిన భూములను భూస్వామి స్వంతసేద్యం చేసుకోవాలని అనుకుంటే, అట్లా అతను ఎంత పరిమాణంగల భూమిని స్వాధీనంచేసుకొని పాసుచేసుకోవచ్చునో ఆ ప్రమాణాన్ని గూడా రాష్ట్రప్రభుత్వాలు నిర్ణయించాలి. బంజరుభూముల సేద్యానికి కోఆపరేటివ్‌లు ఏర్పాటు చేయాలి.

భూ సంపాదనకు నిర్ణయించే గరిష్ట పరిమితి వారసత్వంద్వారా సంక్రమించే భూములకుకూడా వర్తించాలా అనేది ఎస్టేట్ డ్యూటీ శాసనాన్ని గురించి ఆలోచించేటప్పుడు నిర్ణయించవలసిన విషయంగా కమిటీ పేర్కొన్నది.

కమతాలు ఒక కనిష్ట పరిమితికి తగ్గి చిలుకలుగా చీలిపోకుండా పరిరక్షించటం అవసరమనీ, రాష్ట్రప్రభుత్వాలు ఇందుకుతగ్గ శాసనాలు చేసి కట్టుబడిపట్టంగా అమలుజరిపాలనీ కమిషన్ సూచించింది. భూస్వాములవద్ద గరిష్టప్రమాణానికి మించి ఎంతభూమి ఉంటే అంతా ప్రభుత్వం రైతులపరం చేయాలి. ముందు కౌలుదారులకు శాశ్వతి జరాయితీహక్కువంటిది సంక్రమింపజేసి, ఆ పొలం వలను వాయిదాలవారీగా అతనివద్దనుంచి రాబట్టాలి. ఈ విధంగా కౌలుకిచ్చినంత ఉక్కు లభించకపోవచ్చును. ఇంతక్రితం కీలు వేయబడిన రెండు నౌకలకున్నూ, హిందూస్థాన్ నౌకాపరిశ్రమకు అర్పణచేయబడిన ఏడేసి వేల టన్నుల పరిమాణంగల రెండు నౌకలకున్నూ, తదితర చిన్న నౌకలకున్న పాక్యమైనంతవరకూ, యీ దేశంలోనే సేకరించవలసిన ఉక్కును సేకరించుటకు శతధా ప్రయత్నిస్తాము. కావలసినంతగా యిక్కడ దొరకని పక్షంలో, మూడేండ్లు, లేక ఐదేండ్లు ప్రణాళికను యేర్పరచుకొని, విదేశాలనుండి ఉక్కు దిగుమతి చేసుకొనిన సంస్థలు యేర్పాటుకావాలి. పరస్పర సహకారాన్ని అభివృద్ధిచేసే క్రమంగా గ్రామాలలో సేద్యంఅంతకో ఆపరేటివ్ లనిరూపంగా జరిగేటట్టు చూడాలి. ఏగ్రామంలోనైనా అత్యధిక సంఖ్యాతులు ఐచ్ఛికంగా యిట్టి సహకార వ్యవసాయ విధానానికి అంగీకరించేట్టయితే, ఆ గ్రామపంచాయితీకి ఆ విధంగా వ్యవసాయాన్ని నిర్వహించే అధికారాన్ని దఖలుపరుస్తూ ప్రభుత్వం శాసనం చెయ్యాలి.

ఇకనుంచి పత్తికి 2 రకాల లైసెన్సులు మాత్రమే

పత్తి కంట్రోలు ఉత్తరువు సవరణ

బొంబాయి, అక్టోబరు 23: భారత ప్రభుత్వంవారు 1950 ప్రత్తి కంట్రోలు వుత్తర్వును సవరిస్తూ, రెండురకాల లైసెన్సులను మాత్రమే ఇకముందునుంచి జారీ చేయగలమని స్పష్టంచేస్తూ అత్యవసర గెజెట్‌ను ఒకదాన్ని ప్రకటించారు.

ఈ రెండురకాల లైసెన్సులను "ఏ" రకం లైసెన్సు, 'సి' రకం లైసెన్సు అంటారు. 'ఏ' రకం లైసెన్సుతో దేశం అంతటా ప్రత్తివ్యాపారం చేయవచ్చు. 'సి' రకం లైసెన్సుతో ఆ లైసెన్సును ఏ ప్రాంతానికని పేర్కొని ఇస్తే, ఆ ప్రాంతంలోనే వర్తకం చెయ్యాలి. 'ఏ' రకం లైసెన్సులను బొంబాయిలో వుండే టెక్స్‌టయిల్ కమిషనర్ ఇస్తారు. 'సి' రకం లైసెన్సులను ఇవ్వడం అందుకు అధికృతులైన అధికారుల విచక్షణమీద ఆధారపడివుంటుంది. ఇక ఇందులో ఏ రకం లైసెన్సులతోచేసే వ్యాపారం మీదగాని నియమాలు, నిర్బంధాలు వుండవు.

ఇదే గెజెట్‌తోపాటే దేశంలో అన్నిరకాల ప్రత్తియొక్క గరిష్ట కనిష్ట మూల్యాలను నిర్ణయిస్తూ టెక్స్‌టైలు కమిషనర్ జారీచేసిన ప్రకటన గూడా ఒకటి వెలువడింది. 1952 జులై 1 వ తేదీనాడు భారతదేశం ప్రత్తి మట్టం ధరలను నిర్ణయిస్తూ జారీచేసిన ప్రకటనలోని అంశాలన్నింటిని ఇందులో తిరిగి ఉట్టంకించారు. 1951-52 లో వెల్లుబడిఅయిన మట్టం ధరలకన్నా, 1952-53 వెల్లుబడిఅయ్యే ధరలు 55 రూపాయలు ఎక్కువగవున్నాయి. బెంగాల్ దేశీ, ధోల్లారా కాలగిన్, బ్రహ్మదేశీ, మాధియా, మున్‌గరి, సీ. పి. 1, సి. పి. 11, మధ్య ఇండియా ప్రత్తి వీటికి మాత్రం మట్టం ధరలు నిర్ణయం కాలేదు. రాజపాలయం ప్రత్తికి ధరల కంట్రోలు లేదు.

ఫ్రెంచి రక్షణ శ్రేణికి ప్రమాదం

హానోయ్, అక్టోబర్ 23: ఇండోచైనాలో ఉన్న ఫ్రెంచి రక్షణశ్రేణి యావత్తూ బ్లాక్ నదికి ఉపసంహరించుకోవలసిన పరిస్థితి ఏర్పడినట్లు భావించబడుతున్నది. వీట్మిన్ దండయాత్రకు ఫ్రెంచి సేనలు అంతకంతకు వెనక్కి తగ్గిపోతున్నవి. వీట్మిన్‌ల ఒత్తిడి బలమయినందువల్ల తమసేనలు బ్లాక్ నదివైపుకి తగ్గిపోతున్నవని ఒక ఫ్రెంచిసైనికోద్యోగి నేడు వెల్లడించాడు.

వీట్మిన్‌ల భయంకర దాడులను ప్రతిఘటించటానికి ప్రయత్నిస్తున్న ఫ్రెంచిసేనలకు 60 విమానాలు, హెలికాప్టర్లు సప్లయిలను ఉరికిస్తున్నవి. ఈరవాణా విమానాలకు బాంబరు, ఫైటరు విమానాలు అండగా నిలిచినవి. పరిపంటకే త్రాలమంచి వెనక్కి తగ్గుతున్న ఫ్రెంచిసేనలు బ్లాక్ నదిదగ్గర కడపటి పారి నిలవటానికి ప్రయత్నించవచ్చునని తెలుస్తున్నది.

మొదటి బ్రిటిష్ అటం బాంబు పరీక్ష ఫలితాలు

నావ ఆవిరిఅయిపోయింది

లండన్; అక్టోబరు 23: "మూడు వారాలక్రిందట పరీక్షార్థము మొదటి బ్రిటిష్ అటమ్‌బాంబును ఆస్ట్రేలియా తీరమున కావల 'ఎచ్. ఎమ్ ఎస్ ప్లిమ్' అనే నావపై పెట్టి పేల్చారు. ఆ నావ ఆవిరిగా మారిపోయింది" అని బ్రిటిష్ ప్రధాని విన్‌స్టన్ చర్చిలు నేడు ప్రకటించారు.

పార్లమెంటులో ఈ పరీక్ష ఫలితాలను వివరిస్తూ చర్చిల్ ఇలా అన్నారు: హార్బరులో అటంబాంబును పేల్చడం వల్ల కలిగే ఫలితాలను కనుక్కోడానికి ఈ పరీక్ష జరిగింది. సముద్ర గర్భమునుండి వేలకు వేలటన్నులనీరు, బురద అనేక వేల అడుగుల ఎత్తుకు లేచాయి. సముద్రంలో మహోత్తుంగ తరంగాలు లేచాయి. ఈ ప్రేలుడు ఫలితాలు, రేడియోశక్తివల్ల కలిగిన కాలుష్యము విస్తృతమైన ప్రాంతంలో కనిపించాయి బ్రిటిష్ నావ 'ప్లిమ్' పూర్తిగా ఆవిరైపోయింది. ఎట్లాగూ కాలి మండుతున్న ఈ నావభాగాలు కొన్నిమాంటి జెట్లో ధ్వీపాల లోని ఒక ద్వీపంలో పడి అక్కడవున్న వెట్టూచెమును భస్మం చేశాయి. బాంబుప్రేలినప్పుడు ఉష్ణం 10 లక్షల డిగ్రీలుగా (థారన్ హీట్) వుండెను. ఈ పరీక్షలో జంతువులను ఉపయోగించలేదు. పరీక్షలో పాలొన్న వారికి గాయాలు దగలలేదు. బాంబు ప్రేలిన వెంటనే యిద్దరు నౌకాశాఖోద్యోగులు రేడియో ఆక్టివిటీ పరీక్షలకుగాను నీటి నమూనాలు తీసుకొనడానికి ఆ ప్రదేశంపై విమానాలు నడపడానికి పూనుకున్నారు. ఈ బాంబు ప్రవర్తనమును వర్ణించ వీలులేదు అనేక విధాలలో అనుకున్న మాదిరిగానే అది ప్రవర్తించింది.

ఖర్చు విషయమై ప్రశ్నించగా చర్చిల్ ఇలా అన్నారు: ఈ కార్యం కోసం లేబర్ ప్రభుత్వం 10 కోట్ల పౌనులు పైగా కేటాయించింది. పార్లమెంటుకు తెలపకుండా యింత కొప్పమొత్తాన్ని వినియోగించడం నాకు ఆశ్చర్యం కలిగిస్తున్నది. ఐనప్పటికీ ప్రారంభం జరిగింది. ఫలితం కనిపించింది మొత్తంమీద యిది ప్రజలకు లాభకరంగా వుంటుందని తెలుస్తున్నది."

ఉత్తర కొరియాకు చైనా సంపూర్ణ సహాయం

టోకియో, అక్టోబరు 22: ఉత్తర కొరియాకు యుద్ధంలో విజయాన్ని సాధించిపెట్టడానికి చైనా ప్రభుత్వం సర్వవిధాలా సహాయపడుతుందని, పెకింగ్ రేడియో ఈవేళ ప్రకటించింది.

పంచవర్ష ప్రణాళిక అమలు కాలంలో వ్యవసాయోత్పత్తి

ప్లానింగ్ కమిషన్ నిర్ణయాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 23: పంచవర్ష ప్రణాళిక అమలుజరిగే ఈ అయిదు సంవత్సరాల్లోనూ దేశంలో వ్యావసాయికోత్పత్తి ఎంతేంత పెరగాలో అగరిష్ఠ ప్రమాణాలను ప్లానింగు కమిషన్‌వారు నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

1956 వ సంవత్సరాంతానికి ఆహారధాన్యాలు 76 లక్షల టన్నులు, పత్తి 12.6 లక్షల బేళ్లు, జనుము 20.3 లక్షల బేళ్లు, పంచదార 7 లక్షల టన్నులు, నూనెగింజలు 4 లక్షల టన్నులు అధికంగా ఉత్పత్తి కావాలని కమిషన్ వారు తమ ప్రణాళిక తుది ముసాయిదా నిర్దేశించినట్లు తెలియవచ్చింది.

ఆయా అధికోత్పత్తి కార్యక్రమం రెండుభాగాలుగా విభజించబడింది: ఒకటి, రాష్ట్రప్రభుత్వాల పరంగా 142.5 కోట్ల ఖర్చుతో నిర్వహించబడే పథకాలు ఈ పథకాలవల్ల ఆహారధాన్యాలఉత్పత్తి 56 లక్షల టన్నులు పెరుగుతుందని అంచనావేయబడింది.

పోతే రెండు, సప్లిమెంటరీ పథకాలు. ఈ పథకాలవల్ల సుమారు ఉత్పత్తి మరి 20 లక్షలటన్నులు పెరుగుతుందని కమిషన్ లెక్కకట్టింది, అంటే ఆహారధాన్యాలఉత్పత్తి అన్నిరకాలవీ కలిసి 1956 వ సంవత్సరాంతం నాటికి 76 లక్షలటన్నులు అధికం అవుతుంది. కడపటిదైనా ఆయా పంటలకు నిర్ణయించబడిన అధికోత్పత్తి ప్రమాణాలుయిని: వరిపంట 40 లక్షల టన్నులు. గోధుమ 20 లక్షల టన్నులు. పెసలు కందులువగైరా 10 లక్షల టన్నులు. జొన్నలు 5 లక్షల టన్నులు.

ఈ కార్యక్రమం పూర్తిఅయ్యేనాటికి కొత్తగా మరి 193 లక్షలయికరాల భూమి సాగుక్రిందకు వస్తుంది. ఈ ప్రణాళికవల్ల దేశానికి తీరనికీర్తి అయినే చాలాభాగం తీరిపోనుందిగాని ఇతరమైన వ్యాపారపుపంటల విషయంలో మాత్రం దేశం స్వయం సమృద్ధిం కాదు. ఇదిగ్రహించే ప్లానింగు కమిషన్ వారు 12 లక్షల బేళ్ల పత్తి, 12 లక్షల బేళ్ల జనుము దిగుమతి చేసుకోవలందు

(2-వ పేజీ చూడుడు)

సమితి ఆశయాల సిద్ధి

ప్రతివొక్కరూ తోడ్పడాలి

ప్రపంచైక్యభావం అలవరుచుకోవాలని అధ్యక్షుని ఉద్బోధ

న్యూఢిల్లీ, అక్టోబరు 24: "ఏ ఆశయాలను ఉద్బోధించడానికి ఏడేండ్లక్రిందట ఐక్యరాజ్య సమితి యేర్పడిందో ఆ ఆశయాలలో మనం నేడు మనవిశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తున్నాము. మానవ జాతి జీవించివుండాలంటే ఈ ఆశయాల సిద్ధికి యిదివరకు కంటె గూడా తీవ్రంగాకృషి చేయడం అవసరము" అని భారత రిపబ్లిక్ అధ్యక్షులు నేడు ఇక్కడ ప్రకటించారు.

ఐక్యరాజ్యసమితి సందర్భమున (అక్టోబరు 24) అధ్యక్షుడు ఒక సందేశం యిస్తూ ఇంకా ఇలా చెప్పుతున్నారు: "ఐక్యరాజ్యసమితి ఆశయాలు సిద్ధించాలంటే మనము సంకుచిత జాతివర్గ దేశభేదభావమును అధిగమించి ప్రపంచ ఐక్యభావమునకు అనుగుణంగా ప్రవర్తించాలి. భారతి ప్రజలకు సుఖజీవన సౌధనాలను చేకూర్చాలంటేఇట్టి ప్రపంచైక్యభావము మరింత అవసరమని భారతీయులమగు మనము భావిస్తున్నాము. ఆధ్యాత్మికంగా మనం ఉన్నతిస్థితికి రావాలంటే, మనఆర్థిక సంపత్తిని వృద్ధిచేసుకోగలగాలంటే, అహింస, సహనభావము అనేమనవసహజాతిన సత్ సంప్రదాయములను అవలంబించగలగాలంటే జీవితము పందలి అన్నిరంగాల్లోను శాంతి, పరస్పర సహృద్భావము పరస్పర సహకార భావము అత్యవసరము.

ఐక్యరాజ్యసమితి, ఎంతే అసంపూర్ణమైనా ప్రపంచ ఐక్యభావాభివృద్ధికి బీజప్రాయమైనసంస్థ. చరిత్ర, మానవకోటి సమష్టి సంకల్పము ఈ సంస్థపై పెట్టిన కర్తవ్యాన్ని ఈ సంస్థ నెరవేర్చగలగడానికిగాను. భారతీయులందరు శక్తివంతులవలేకతోడ్పడాలి. అది బహుమందంగా గమ్యస్థానం వైపు నడక సాగిస్తున్నది. ఒక్కొక్కసారి అది తిరోముఖమవుతున్నటు గూడా కనిపిస్తుంది. ఐనప్పటికీ, ఈ ప్రపంచ ఐక్యభావము ఎంతే దుర్బలంగాను, ఎంతే అసంపూర్ణమైనదిగాను వున్నప్పటికి ఈ భావం వుండడంవల్లనే ఆ సురిశిక్తులను యింతవరకు నిరోధించగలిగింది. ఇంతమాత్రం చాలదు ప్రపంచాని కంతటికి త్రోవజూపే సంస్థ అయినప్పుడే సమితికి దానికి తగ్గ ఔన్నత్యం చేకూరగలదు. కనుక ఐక్యరాజ్య సమితి ఆశయాల సిద్ధికి తోడ్పడి, ప్రపంచంలో శాంతికి న్యాయానికి, సౌభాగ్యానికి అది పురోభివృద్ధి సంస్థగాచేయడం ప్రతి భారతీయుని కర్తవ్యమని భావిస్తున్నాను."

అస్సాంకొండ ప్రాంతాలలో నెహ్రూ పర్యటన

ఇంఫాల్, అక్టోబరు 23: ఇంఫాల్‌లో ప్రధాని నెహ్రూ విమానం దిగారోలేదో, అప్పుడే అక్కడి రాజకీయపక్షాలవారు అస్సాం ఆటవిక్ ప్రాంతంలో చీఫ్ కమిషనర్ పరిపాలనను తొలగించి అంతకన్నా ప్రజాస్వామ్య విశిష్టమైన ప్రభుత్వ వ్యవస్థను నెలకొల్పవలసిందని కోరుతూ ఒక మెమొరాండం అయనకు సమర్పించారు.

ఇందులో ఒక మెమొరాండమును రాష్ట్రకాంగ్రెస్ సంఘంవారు సమర్పించగా, మరో మెమొరాండంను ప్రజా సోషలిస్టుపార్టీలో సహా నాల్గు ఇతర రాజకీయపక్షాలన్నూ, మరి ఇంకో మెమొరాండంను కొండజాతులతెగల రాజకీయపక్షాలు ఒక దానున్నూ కలిసి సమర్పించాయి.

నెహ్రూ సేటితో అస్సాం కొండ ప్రాంతాలలో వ్యవస్థలను పూర్తి చేసాము. ఇండియా పరిహద్దుల్లో వున్న పాకిస్థాన్ కువల్లి నేను ఇచ్చటకు వచ్చాను. మేము పాకిస్థాన్ అయితే పర్వతాల్లో ఇంకా ఇంకా నెమ్మదిగా ఆలోచిస్తాము. ఇక్కడి ప్రజలకు స్వాగతం ఇచ్చారు.

బెవాన్‌వర్గం రద్దు కావాలి

బ్రిటిషు పార్లమెంటు లేబరు పార్టీ తీర్మానం

లండన్, అక్టోబరు 23. లేబర్ ప్రభుత్వంలో కార్మిక మంత్రిగా పనిచేసి, ఆయుధోత్పత్తి సమస్యపై రాజీనామా చేసిన వామపక్ష ప్రముఖుడు అన్యూరిన్ బెవాన్‌కూడా, అతని వర్గానికి తుది హెచ్చరికను ఇవ్వజూపినకి బ్రిటిష్ లేబర్ పార్లమెంటరీ పార్టీ నేడు ఆమోదించింది. బెవాన్-వర్గం రద్దు కావాలని పార్టీ నాయకులయిన అట్లీ ప్రభృతులు, ప్రతిపాదించిన ఈ హెచ్చరికను పార్టీసమావేశం నేడు ఆమోదించింది.

యీ హెచ్చరికను ఆమోదించటమన్నది తన రాజకీయ విధానాలమీద పార్టీ విశ్వాసానికి చిహ్నమని ఆటీ ప్రకటించేశాడు ఆన్యూరిన్ బెవాన్. ఈనిర్ణయం ఆయనకు గొప్ప విజయంగా భావించబడుతున్నది.

తీర్మానానికి అనుకూలంగా 188 మంది, ప్రతికూలంగా 51 మంది ఓటు చేసినట్లు మొత్తం 288మందిలో కొందరు హాజరుకాలేదూ తెలుస్తున్నది. పార్టీలో అధికారవర్గం అంగీకరించిన వర్గాలు తప్ప మిగిలినవన్నీ రద్దుకావాలనీ, సభ్యులు పరస్పర కుమ్మలను కట్టిపెట్టాలని ఈతీర్మానంనిర్దేశిస్తున్నది.

(2 వ పేజీ చూడుడు)

గంటల పంచాంగం

వందన సం॥ కార్తిక శు॥ పంచమి
1952 సం॥ అక్టోబరు 25 శనివారం
శు॥ పంచమి రా 10-28 పూర్వాషా ప 11-28
వర్జ్యం సా 7-6 ల 8-38 కు.
శు॥ షష్ఠి అక్టోబరు 26 ఆదివారం
ఆ॥ అష్టమి రా 8-33 ఉషా ప 10-23
వర్జ్యం ప 2-10 ల 3-41 కు.

ఆంధ్రపత్రిక

ఒడలేయని యొనరించిన నరవరి
యుపకియము తన మనంబున కగుదా
నొదులకు నవిపేయుటనికి పరాయణము
పరమధర్మపరములు కెల్లన్-(మహాభారతము)

వందన సం॥ కార్తిక శు॥ పంచమి
శనివారం

రాజాజీ ప్రసంగం

కృష్ణానదిపైన కట్టాలిసిన ప్రాజెక్టులగురించి ముఖ్యమంత్రి రాజగోపాలాచారిగారు గురువారంనాడు చేసిన ప్రసంగంలో ఒకవిషయాన్నిమాత్రం స్పష్టంగానూ, అసందిగ్ధంగానూ చెప్పారు. అది ఈ ప్రాజెక్టుల గురించి తమ ప్రభుత్వము ప్లానింగు కమిషనుకు ఏవిధమైన సిఫార్సు చేయలేదన్నది. అది మనహోనారు చెసినిగురించీ కూడా ఇదమిద్ధంగా చెప్పారనటానికి వీలు లేదు. చెప్పలేదనటానికి సాధ్యంకాదు. చెప్పినదాని భావం, అర్థం ఇది అని నిరూపించటం సాహసం.

ఖోస్లా కమిటీ నివేదిక మద్రాసు ప్రభుత్వానికి అందిందా అంగా అది తాత్కాలిక నివేదిక అనీ, కమిటీ ప్లానింగు కమిషనుకు నేరుగా పంపారుగాని మద్రాసు ప్రభుత్వానికి కాదు అన్నారు. కాని ప్లానింగు కమిషన్ తమకు పంపినదని ద్యోతక మవుతోంది. అంతే కాని స్పష్టంగా పంపారని చెప్పలేదు. అయితే అది తాత్కాలిక నివేదిక కాబట్టి లెక్కలోకి తీసికోవక్కరలేదన్నారు. కాబట్టి వచ్చింది రాలేదు అన్న దానిమీద బాధపడట మెందుకు! అందువల్లనే మద్రాసు ప్రభుత్వం కూడా తమ అభిప్రాయం ప్లానింగు కమిషనుకు తెలియజేయ లేదు.

శ్రీ రాజగోపాలాచారిగారి ప్రసంగం చూస్తే ఈ విషయాలు ద్యోతక మవుతున్నాయని అనవచ్చునేమో!

కృష్ణాపెన్నారు వ్యవహారం ప్లానింగు కమిషను చేతుల్లో ఉన్నది. దానిని గురించి మద్రాసు ప్రభుత్వం ఏమీ అభిప్రాయం చెప్పలేదు. నందికొండ ఉన్నదీ అంటే దానిని గురించిన పరిశోధనే కాలేదు. పరిశోధన చాలాకాలం పడుతుంది. రాయలసీమకు కూడా కృష్ణా నీరు తక్కువ ఖర్చులో తీసికెళ్ళడానికివీలుగా ఉండాలి.

తమ సొంత అభిప్రాయం మాత్రం, ఏ ప్రాజెక్టు అయినా కృష్ణానదీ జలాన్ని వీలుండీ, తక్కువఖర్చుతో సాధ్యమైతే, రాయలసీమకు తీసికొనివెళ్లాలని తెలియజేశారు. నందికొండవల్ల రాయలసీమకు కృష్ణానదీ జలాన్ని తీసికొని వెళ్ళవచ్చని అనవచ్చు. అలా అంటే నందికొండ పరిశోధన కూడా జరుగలేదనే అజంకి మున్నది. నందికొండను గురించి భోపాలా కమిటీ సిఫార్సు చేసిందీ, వారి సిఫార్సులను పురస్కరించుకొని ఆ స్కీమును పరిశీలించటానికి ప్లానింగు కమిషనును ఒక కమిటీని నియమించిందని హైదరాబాద్ ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు బుధవారం చెప్పారు. ఆ విషయం వారివృత్తికి తేగా, నందికొండ హైద్రాబాదుకు కూడా ప్రయోజనకారే అనీ, కేంద్రం అనుమతిస్తే దాన్ని ఇవ్వడానికి సిద్ధపడి యిన్నట్టే హైదరాబాదు, నుద్రాసు ప్రభుత్వాలు కలిసి పనిచేయవచ్చునన్నారు అయితే నందికొండ పరిశోధన కాలేదని చెప్పారు. కృష్ణాజలాన్నిపూర్తిగా వినియోగంలోకి తీసికొని రావడానికి తగినధనం లభించినప్పుడు నుంచి దేనని కేంద్ర ప్రభుత్వం ఈ విషయం పూర్తిగా ఆలోచిస్తుందని ఆశిస్తున్నామన్నారు. అంతేకాక ప్రాజెక్టుల విషయం దేశంలోని మహానదుల జలముల వినియోగమునకు సంబంధించిన విషయం, కేంద్ర ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించగలదు అనీ అన్నారు.

శుక్రవారం రు. 10 కోట్లు కావాలంటే చిక్కిటం లేదు రు. 100/- కోట్లు ఖర్చు అయే ఏ ప్రాజెక్టును గురించి ఆవేశం పడితే ఏమి లాభం అన్నారు. ఏ ప్రాజెక్టుకైనా డబ్బు సమస. ఎవ్వరైనా కేంద్రండబ్బు ఇవ్వడానికి సిద్ధపడితే నేతిప్ప పని చేయడానికి వీలు లేదు. కేంద్రం కూడా ఈ సమస్యను ఆలోచించాలి. ఊరికే సిఫారసుచేస్తే లాభం లేదు. కాబట్టి పెద్దప్రాజెక్టుల గురించి ఆవేశపడటం లాభం లేదు. చివరికి ఏ ప్రాజెక్టూ రాకపోవచ్చు. అయితే కేంద్రం డబ్బు ఇస్తామంటే మద్రాసు ప్రభుత్వం దేన్ని సిఫారసు చేస్తుంది? కృష్ణానదీ జలాన్ని పంగల్పట్టు దక్షిణ ఆర్కాటు జిల్లాలకు తీసికెళ్ళ సాధ్యం కాదన్నారు. కాబట్టి మద్రాసు నగరానికి నీటిసప్లయే దాక్షిణాత్యులకు ముఖ్యవిషయం. అది నందికొండవల్ల కూడా సాధ్యమే?

రాయలసీమకు ఏ ప్రాజెక్టువల్ల ఎక్కువ ప్రయోజనం కలిగితే అది తమకు ఇష్టమన్నారు. అది కూడా నందికొండవల్ల లభ్యమవుతుంది కదా?

శ్రీకాకుళం కృషికర్ పార్టీ కార్యవర్గ సభ్యుని రాజీనామా

శ్రీకాకుళం, అక్టోబరు 23: శ్రీకాకుళంజిల్లా కృషికార్ లోక్ పార్టీ కార్యవర్గ సభ్యుడు ఢిక్కల సూర్యనారాయణగారిగారు రాజీనామా యిచ్చారు. పార్టీ, ప్రజలకు చేసిన అనేకవాగ్దానాలుభంగమొనరిన్పందుకే తాము రాజీనామా యిస్తునట్లు ప్రకటించారు. (స్వ. వి.)

రాజమండ్రి మున్సిపల్ కౌన్సిల్: ప్రంటులో మరొక సభ్యుని ప్రవేశం

రాజమండ్రి, అక్టోబరు 22: రాజమండ్రి మునిసిపల్ కౌన్సిలుకు 8 వార్డు హరిజన రిజర్వుడుస్థానముకుస్వతంత్ర సభ్యుడుగా ఎన్నికైన మౌతా రామస్వామిగారు-మునిసిపల్ యునైటెడ్ ఫ్రంటు పార్టీలో చేరినట్లు ఆ పార్టీ నాయకులకు ఉత్తరము వ్రాశారు. (స్వ. వి.)

పచ్చనెలనుంచీ ఆహార ధాన్యాల కంట్రోలు రద్దు చేయాలని శ్రీ కిద్వాయ్ ఆలోచన

మద్రాసు, సౌరాష్ట్ర ఆహార మంత్రులతో కేంద్రమంత్రి చర్చలు

అక్టోబరు 30 నాడు ఈ విధానాన్ని ప్రకటించే సూచన

బొంబాయి, అక్టోబరు 23: దేశంలో ఆహార విధానాన్ని పూర్తిగా మార్చి, కొత్త విధానాన్ని ప్రారంభించడానికి సమగ్రమైన సమాలోచనలు నేడు ఇచ్చట ప్రారంభం అయినాయి. మద్రాసు. సౌరాష్ట్ర ఆహార మంత్రులు కచ్ ప్రతినిధి, కేంద్ర ఆహార మంత్రి శ్రీ రఫీ అహ్మద్ కిద్వాయీలు, జూహూలోవున్న ఆయన భవనంలో కలుసుకొని ఈ సమాలోచన ప్రారంభించారు.

నేటి నిరి సమాలోచనలు దేశంలో ప్రస్తుత ఆహార పరిస్థితి, ఆహార సమస్యలు కీటిని గూర్చి పరిశీలించుట తెలుస్తున్నది. కేంద్ర మంత్రి శ్రీ కిద్వాయి, ఈ మంత్రుల మధ్య తాను తీయారు చేసిన కొత్త పథకాన్ని పరిశీలన నిమిత్తం పుంచినట్లు గూడా తెలుస్తున్నది. ఈ పథకం ప్రకారం దేశం అంతటా ఆహార ధాన్యాల కంట్రోలు రద్దు కావాలి. అయితే పెద్ద పట్టణాలలో మాత్రం కంట్రోలు వుంటుంది. ఇట్టి ప్రాతిపదిక ఆధారంగా శ్రీ కిద్వాయి ఈ పథకాన్ని తయారుచేసి, దాని బాగా ఒకటిని గూర్చి వీరితో చర్చించినట్లు తెలుస్తున్నది.

అంతేగాక, ఆహార ధాన్యాలరవాణామీద రాష్ట్రం రాష్ట్రం మధ్య వున్న నిర్బంధాలను తొలగించడం, దేశంలో మిగులు ప్రాంతాలను నిర్ణయించి, తరగు ప్రాంతాలను వాటినుండి ఆధారపడేటట్లు చేయడం, మొదలైన తన పథకంలోని ఇతర అంశాలను కేంద్రమంత్రి వీరితో చర్చించారు.

కేంద్ర ఆహారమంత్రి శ్రీ కిద్వాయీ దేశంఅంతకు ఒకేవిధమైన ఆహార విధానాన్ని పరిచేటట్లు చూడాలని తాపత్రయ పడుతున్నట్లు ప్రస్తుతం ఈ చేస్తున్న కృషి సఫలం అయ్యే పక్షంలో దేశంఅంతటా ఆహార ధాన్యాలమీద కంట్రోలు వచ్చే నెలలో పూర్తిగా రద్దు చేయదలచుకున్నట్లు తెలుస్తున్నది.

మద్రాసు ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం కేంద్రమంత్రికి తన రాష్ట్రంలో ప్రస్తుతం ప్రవర్తిల్లుతున్న ఆహార పరిస్థితినిగూర్చి వివరించి చెప్పారు. అప్పట కంట్రోళ్లరద్దు ఏ విధంగా పనిచేసింది గూడా వివరించారు.

రేపుగూడా ఈ సమాలోచనలు కొనసాగుతాయి. రేపు రాజస్థాన్, మధ్యభారత్, భోపాల్ ఆహారమంత్రులతో శ్రీ కిద్వాయీ ఈ పథకాన్నిగూర్చి చర్చిస్తారు. అక్టోబరు 27 న మైసూరు, హైద్రాబాదు ఆహారమంత్రులు ఈ సమాలోచనలలో పాల్గొనేనిమిత్తం ఇచ్చటకు వస్తున్నారు.

ఈ విధంగా దేశంలో అన్ని రాష్ట్రాల ప్రభుత్వాల భావాలను తెలుసుకొన్న అనంతరం, ఈ తన కొత్త కంట్రోళ్లరద్దు, ఆహారప్రాంతాల నిర్మాణం విధానాన్ని దేశంలో ఆహారస్థితి బాగుపడినందువల్ల ఏర్పడిన పరిస్థితికి అనుకూలంగా అక్టోబరు 30 వ తేదీనాడు, బొంబాయిలో పత్రికా విలేఖరుల సభలో ప్రకటిస్తారు.

ఇప్పుడు జరుగుతున్న ఈ ఆహార విధాన నిర్ణాయక సమాలోచనలలో కేంద్ర ఆహారశాఖ కార్యదర్శి శ్రీ పి. ఏ. గోపాలకృష్ణ, ఆహారశాఖ డైరెక్టరు జనరల్ శ్రీ ఆర్ ఎస్. కృష్ణస్వామిగూడా పాల్గొన్నారు.

విశాఖ సెంట్రల్ జైలునుంచి ఖైదీ పరారీ

విశాఖపట్నం, అక్టోబరు 23: ఇక్కడ సెంట్రల్ జైలులో ఖైదుశిక్ష అనుభవిస్తున్న శీలం సుబ్బారావు,నిన్న జైలునుంచి తప్పించుకొని పారిపోయాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్లానింగ్ కమిషన్ ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 23: పంచవర్ష ప్రణాళిక ముసాయిదాలో నుంచి సందర్భశుద్ధిలేకుండా ప్రతికలలో ఈదినారించబడిన ఆయా భాగాలు పఠితులకు అపార్థాలు స్ఫురింకజేయవచ్చునని, అదీకాక ప్లానింగుకమిషన్ యింకా ఏవిషయాన్ని గురించి అంతిమ నిర్ణయం చేయలేదనీ విశదీకరిస్తూ కమిషన్ యీ వేళ ఒక ప్రకటన చేసింది.

కోర్టులో సాక్షిపేరు వ్రాసే తీరుపై పేచీ

గుంటూరు మునిసిఫ్ కోర్టులో సంఘటన

గుంటూరు, అక్టోబరు 21: స్థానిక జిల్లా మునిసిఫ్ కోర్టులో నిన్న సాక్షి పేరు వ్రాసే తీరుపై పేచీ వచ్చింది. ఆ సాక్షి అయిన ఆంధ్రరాష్ట్ర పత్యేక్షగ్రహ కార్యదర్శి నేతి వెంకటాచలపతిగారు ఈ సంఘటనను గురించిఇల్లా తెలుపుతున్నారు

"నేను నిన్న సాయంత్రం 4-15 లకు రామిరెడ్డి జిల్లా మున్సిఫ్ గారి కోర్టులో ఒక కేసు సందర్భంలో సాక్ష్యం యిచ్చుటకు పిలిచిరి. ప్రమాణస్వీకారమయిన తరువాత 'నీ పేరేమి?' అని నన్ను జిల్లా మున్సిఫ్ గారు అడిగిరి. 'నా పేరు నేతి వెంకటాచలపతి' అని చెప్పితిని, ఆయనయింగ్లీషులో యన్. వి.. చలపతి' అని వ్రాసిరి. 'అగ్యూ నా పేరు నేతి వెంకటాచలపతి కానియన్. వి. చలపతి కాదు. ఇంగ్లీషులో వ్రాయవద్దు. తెనుగులో వ్రాయండి' అని కోరితిని. మీరు రూల్సుకు వ్యతిరేకంగా పడుతున్నారని ఆయనఅనెను. రూల్సు నాకు తెలుసును. నా పేరు నేను చెప్పినట్లు కాక మరియితీరుగా వ్రాయుటకు రూల్సు వున్న పేమో నాకు తెలియదు. తెనుగులో కోర్టు వ్యవహారము జరుగవలయునని సత్యాగ్రహ మున్నది. ఆ ప్రకారం తెనుగులో వ్రాసినకాని నేను సాక్ష్యం ఇవ్వను అని చెప్పినాను. మీ సాక్ష్యం అక్కరలేదు వెళ్లిపోవలసిందని వారన్నారు. 'మంచిది సరే' అని నేను వెళ్లిపోతిని.

(స్వ. వి.)

అన్యాయాన్నెదుర్కోవడం, నిర్మాణ కార్యక్రమాన్ని సాగించడం

ప్రజాసోషలిస్టుపార్టీ ఆశయాలనుగూర్చి శ్రీ అశోక మెహతా వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 23: ఇండియాలో ఒక కొత్తరకమైన రాజకీయ భావాన్ని పెంపొందించవలసివున్నదని, సామాజిక ఆర్థిక పరిణామాలను ప్రజాస్వామ్య మార్గంలో సాధించడానికి అనువైనట్టిదిగా, తగినట్టిదిగా ఆ భావం వుండాలని ప్రజా సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అశోక మెహతా నేడిచ్చట ఉద్ఘోషించారు.

వట్టి అరాచకమార్గాల ద్వారా ఇట్టి పరిణామం వస్తుందని నేను అనుకోవడంలేదు. అంతేగాక నిర్మాణ కార్యక్రమంవల్ల అట్టి భావం పుట్టుకు వస్తుందని నాకు అనిపించడంలేదు ఒక పార్శంలో ఈరెండుభావాలను మిళితం చేయనిదే అట్టి పరిణామం సాధ్యం కాదేమోననిపిస్తున్నది. అన్యాయాన్ని ఎదుర్కొనడం ఎంత అవసరమో, దేశంలో నిర్మాణకార్యక్రమాన్ని కొనసాగించడం గూడా అంతే అవసరం. దేశం ప్రజాస్వామ్య మార్గాలలో ముందుకు పోవాలనుకుంటే, ఇట్టి పద్ధతిని అనుసరించక తప్పదు అని ఆయన అన్నారు.

ప్రజాసోషలిస్టుపార్టీ అవతరణను గూర్చి శ్రీ మెహతాపత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఈ విషయాలను వ్యక్తం చేసారు. సోషలిస్టుపార్టీ, ప్రజాపార్టీలు ఏకంకావడంవల్ల దేశంలో ఉత్సాహం వెల్లివిరిస్తున్నదని, పార్టీ కార్యకర్తలలో గూడా ఉత్సాహదీప్తి, స్వయం బాధ్యతలు వ్యక్తం అవుతున్నాయని ఆయన ఈ పార్టీ అవతరణను గూర్చి వివరిస్తూ అన్నారు. అయితే ఈ కలయికవల్ల కొన్ని కష్టాలు గూడా తలఎత్తాయి. వాటిని నేను కాదనడంలేదు. ఈ కష్టాలను దాటడానికి గట్టిప్రయత్నం గూడా చేస్తాం. అయితే వాటిని గడవడానికి కొన్ని నెలలు పడుతుంది అని ఆయన చెప్పారు. పోతే ఈరెండుపార్టీలకలయిక వల్ల ఏర్పడిన ప్రజాసోషలిస్టుపార్టీ కాంగ్రెస్‌కు దగ్గర అయిందా అంటే అట్టిదేమీ లేదని శ్రీ మెహతా వివరించారు.

విలేఖరులు అయన్ను కమ్యూనిస్టులను గూర్చి ప్రశ్న వేశారు. ఎన్నికల్లో కమ్యూనిస్టు మంచి విజయాన్ని సాధించినట్లు శ్రీ మెహతా అంగీకరించారు, ఆ తర్వాతి వారిలో ఉత్సాహశక్తితో లోపించి,క్రమక్రమంగా తిరిగి ప్రజలకు దూరమై ఏకాంతివాసంలో పడిపోతున్నట్లు కన్పిస్తున్నది. తిరువాన్‌కూర్ కొచ్చిన్‌లో నేమి, పశ్చిమ బెంగాలులో నేమి, మద్రాసులో నేమి కమ్యూనిస్టులబలం లగ్గిపోయిందని, సోషలిస్టులే జాగ్రత్తగా వ్యవహరించి బలాన్ని చేకూర్చుకో గల్గినారని వ్యక్తం అవుతున్నది అని ఆయన చెప్పారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ భవిష్యత్ కార్యక్రమం ఏమిటో గూడా శ్రీ మెహతా ఈ సందర్భంలో వివరించారు. ఇంతవరకు శ్రీ నారాయణ్ కార్మిక సంఘాలలో పనిచేస్తూ వచ్చారు. ఇప్పుడు ఆ పనినుంచి విరమించి ఆయన తన కౌశలాన్ని అంతా రైతులకోసం, భూమి సంస్కరణల కోసం వినియోగించ దలచుకున్నారు. ఈ కార్యాన్ని నిర్వహించడానికి పాంచ్‌మారీలో ఒక కమిటీని సోషలిస్టు పార్టీ ఏర్పాటుచేసింది. దానికి శ్రీ జయప్రకాశ్ అధ్యక్షులుగా నియమితులైనారు అని ఆయన విడమరిచి చెప్పారు.

ఇండియా - పాకిస్థాన్ క్రికెట్

టి వేళకుపాకిస్థాన్ 146పరుగులు

లక్నో, అక్టోబరు 24: బాటింగులో ఇండియాజట్టు స్థిరంగా ఉండదన్న విషయాన్ని నిన్న జరిగిన ఇండియా పాకిస్థాన్ రెండవ టెస్టు క్రికెట్ మొదటి రోజు ఆట నిరూపించింది. లంచి వేళకే ఇండియాజట్టు అంతా 106 పరుగులు మాత్రమే చేసిఅవుటయినారు. పాకిస్థాన్ ఇన్నింగ్సును నజర్ మహమ్మద్, హనీఫ్ మహమ్మద్‌లు ప్రారంభించి, ఆట ముగింపువేళకు 46 పరుగులు చేశారు.

నేటి ఆటలో లంచివేళకు పాకిస్థాన్ మరి 44 పరుగులను మాత్రమే, ఒక్కవికెట్ నష్టానికి చేయగలిగింది. హనీఫ్‌మహమ్మద్ 34 పరుగులను పూర్తి చేసిన తరవాత, ఇండియా బౌలర్ గులాం అహమ్మద్ బౌల్ చేయగా, ఉమ్రిగర్ బంతిని పట్టుకుని హనీఫ్‌ని అవుటు చేశాడు. అప్పుడు వకరీ హుసేన్ బాటింగుకి వచ్చాడు.

ఇండియా - మొదటి ఇన్నింగ్సు:- రాయ్ 30, డి. కె. గైక్వాడ్ 6 గుల్ మహమ్మద్ 0, వి. ఎల్. మంజ్రేకర్ 8, కిషన్ చంద్ 0, ఉమ్రిగర్ 15, అమరనాథ్ 10, జోషి 9, హేరాలాల్ గైక్వాడ్ 14, వసూల్ చంద్ (అవుటు కాలేదు)6, గులాంఅహమ్మద్ 8 ఎక్స్ ట్రాలు 5, మొత్తం 106.

పాకిస్థాన్ బౌలర్లలో ఫజల్ మహమూద్, పి. రాయ్, మంజ్రేకర్, కిషన్ చంద్, హేరాలాల్ గైక్వాడ్, గులాం అహమ్మద్‌లనూ, మహ్మద్ అహమ్మద్, డి. కె. గైక్వాడ్, గుల్ మహమ్మద్‌లనూ, మహమూద్ హుసేన్ మిగిలినవారినీ అవుటుచేశారు.

పాకిస్థాన్ రెండవ ఇన్నింగ్స్:- హనీఫ్‌మహమ్మద్ 34.

టీవేళకు పాకిస్థాన్‌జట్టు 8 వికెట్లకు 146 పరుగుల్ను - ఇండియా మొదటి ఇన్నింగ్సుకన్నా 40 పరుగులుఎక్కువ చేసింది.

టీనాట్కారు:-నజర్ మహమ్మద్ 62 (అవుటుకాలేదు), హనీఫ్ మహమ్మద్ 34, వకర్ హసన్ 23, ఇండియాడ్ అహమద్ 0, మహ్మద్ అహమద్ (అవుటుకాలేదు) 25, ఎక్స్‌ట్రాలు 2 మొత్తం 8 వికెట్లకు 146.

గులాం అహమద్ ఒక వికెట్‌నూ, అమర్‌నాథ్ రెండు వికెట్లనూ తీసుకున్నారు.

మదరాసు గవర్నరు శ్రీ ప్రకాశ శనివారం సాయంత్రం 6 గంటలకు కార్పొరేషన్ స్టేడియంలో "పేవిలియన్"కు ప్రారంభోత్సవం జరుపుతారు.

పంచవర్ష ప్రణాళిక: వ్యవసాయోత్పత్తి

[1 వ పేజీ తరువాయి)

లపగానూ పాలులో ఏర్పాటు చేశారు. అధికాహారోత్పత్తికి ప్లానింగు కమిషన్ సూచించిన పథకాలు పెంబరి పథకాల స్వరూపం ఇది:—30కోట్ల రూ॥ ఖర్చు పెట్టి మైనరు ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మించడం; 6 కోట్ల రూ. ఖర్చుతో గొట్టపు బావులు తవ్వించటం; జాతీయ వ్యవసాయి కాభివృద్ధిసంస్థ (నేషనల్ ఎక్స్‌టెన్షన్ ఆర్గనైజేషన్) కార్యకలాపాలకుగాను 3 కోట్ల రూ. 1952-53 లో అధికాహారోత్పత్తి ఉద్యమానికిగాను అదనంగా 10 కోట్ల రూ. మంజూరు చేయటం; 90 కోట్ల రూ. ఖర్చుతో కమ్యూనిటీ ప్రాజెక్టులు పూర్తిచేయటం ఇవి ఈ సప్లిమెంటరీ పథకాలలోని ముఖ్యాంశాలు. ఇక రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు. ఇవి నిర్మించే పెద్దపెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టుల క్రింద 22.1 లక్షల టన్నులు, చిన్న రకం యిరిగేషన్ ప్రాజెక్టుల క్రింద 16.2 లక్షల టన్నులు, బంజరుభూముల సేద్యంవల్ల 14.6 లక్షల టన్నులు, ఎగువులవల్ల 6.5 లక్షల టన్నులు, మేలిరకం విత్తనాలమూలంగా 5.5 లక్షల టన్నులు అధికోత్పత్తి జరుగుతుందని అంచనా వేయబడింది.

రైతులకు ఋణాలక్రింద ఇదివరకు సౌకర్యం అవుతుందని అనుకున్న దానికన్న చాలా ఎక్కువ మొత్తమే మంజూరు చేయబడగలదని తెలుస్తున్నది.

ఈ అయిదేళ్లలో ప్రభుత్వం రైతాంగానికి స్వల్పవాయిదా ఋణాలక్రింద 100 కోట్ల రూ. నాతిదీర్ఘవాయిదా ఋణాలక్రింద 25 కోట్ల రూ. దీర్ఘవాయిదా ఋణాలక్రింద 6కోట్లు మంజూరు చేస్తుందని తెలుస్తున్నది.

కామన్వెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆర్గనైజేషన్ ఏడాదికి 40 వేల గ్రామాలకు చొప్పున విస్తరింప జేయబడుతుందనీ, 1956 వ సంవత్సరానికి 120,000 గ్రామాలు ఈ పథకం క్రిందికి రాగలవనీ అంచనా వేయబడింది. గ్రామీణులకు అధికోత్పత్తి కార్యక్రమాల నిర్వహణకుగాను ఎరువులు వ్యవసాయ పరికరాలు బగయిరాలు సప్లయి చేసేనిమిత్తం కోఆపరేటివ్ సంస్థలు ఏర్పాటుచేయబడతాయి.

రైతు కూలీల సౌకర్యార్థం కమిషన్ ఈ క్రిందచెప్పిన చర్యలను తీసుకోవాలని సూచించింది:-

వెనుకబడిన తిరగతులకు సమాజంలో యుక్తస్థానం కల్పించడం అనగా, అస్పృశ్యతానివారణకు మొదలైనవాటికసంబంధించిన శాసనాలను కఠినంగా అమలు జరపటం, 1958 వ సంవత్సరాంతంలో కనిష్ఠ వేతనాల చట్టాన్ని దేశం అంతటా అమలు జరపాలి. నివేశనస్థలాలపై తాత్కాలిక హక్కుభుక్తాలుమాత్రమే సంపాదించుకొనివున్న భూదాసులకు శాశ్వత ఆక్రమణాధికారం ఇచ్చివేయాలి. రైతు కూలీల కోఆపరేటివ్‌లు ఏర్పాటుచేసి, కొత్తగా సాగుక్రిందకు తెచ్చిన గవర్నమెంటు బంజరుభూములను వారికి పంచిపెట్టాలి. ఆచార్య వినోబాభావేగారి భూదానయజ్ఞాన్ని సర్వవిధాలా బలపరచాలనీకూడా కమిషన్ సూచించింది. భూదానాలను ప్రతిగ్రహించిన రైతులకు రాష్ట్రప్రభుత్వాలు అప్పులు, ఎరువులు మొదలైనవి ఇచ్చి తొలుచేయగల్గిన సహాయం అంతా చెయ్యాలని కమిషన్ కోరింది.

విశాఖలో డ్రైడాకు నిర్మాణం

(1-వ పేజి తరువాయి)

కోవలసి ఉంటుంది. నౌకానిర్మాణానికి కావలసిన, అర్టిలరీ యంత్రసామగ్రి విషయం ప్రస్తావిస్తూ ఈ యంత్రసామగ్రిని ఇక్కడే తయారుచేసుకోగల పిల్లను గురించి హిందూస్థాన్ నౌకా పరిశ్రమ యోచిస్తున్నదని" రెడ్డిగారు చెప్పారు.

ఫ్రెంచి, నౌకానిర్మాణ ప్రవీణుల నివేదిక, నవంబరు నెలాఖరుకో లేక డిసెంబర్ నెలారంభంలోనో వెల్లడింపబడునని తెలియజేశారు. అర్టిలరీ యంత్రసామగ్రి తయారు చేయడం త్వరలోనే ప్రారంభం కావచ్చునని, యిందువల్ల గూడా, పనిలేని కార్మికులు కొందరికి పని దొరకవుతుందని చెప్పారు. ఈ పైన చేర్కొన్న పనులను అమలు జరిపి కార్మికులకు పని కల్పించు విషయమై, ఉన్నతస్థాయిలో తక్షణం సంప్రదింపుల జరుపుతామని తెలియజేశారు.

మధ్యలోనిలిచిపోయిన హాస్పిటల్, స్కూలు, భవనాల కట్టడం పని పునః ప్రారంభింప చేసే విషయం గూడా తను ఆలోచిస్తున్నానని, ఈ పనుల వల్ల గూడా, కార్మికుల ఉద్యోగ సమస్య శాశ్వతంగా తీర్చలేక పోయినా తాత్కాలిక ఉపశమనం నైనా కల్పించడమౌతుందని అన్నారు.

నౌకా నిర్మాణ పరిశ్రమ వ్యవహారంలో ప్రభుత్వం ఎంతవరకు జోక్యం కల్పించుకొంటుంది అన్న విషయం ప్రస్తావనకు రాగా, నౌకా పరిశ్రమ నెవందిన వ్యవహారాలకు సంబంధించిన నిర్ణయాలన్ని డైరెక్టరబోర్డువారే చేస్తారని పరిశ్రమకు సంబంధించిన ముఖ్య విభాగాల విషయంలో మాత్రం ప్రభుత్వం ప్రమేయం పెట్టుకొంటుందని చెప్పారు.

నూనె టాంకర్ల నిర్మాణం, యుద్ధనౌకల మరమ్మతు పనులు, ఉభయులకు అంగీకారయోగ్యమైన పద్ధతి పై, ప్రభుత్వం, యీ పరిశ్రమకు తప్పక జీవుతుందని, పనిలేని కార్మికులకు పని కల్పించేందుకు కూడా యిది తోడ్పడవచ్చునని అన్నారు.

ఈ రెండు రోజుల్లోనూ, మంత్రిగారు నౌకా పరిశ్రమ వివిధశాఖలను, యుద్ధనౌకా స్థావరాన్ని ఉప్పుకోటార్లను, చూచారు. ఉప్పుకోటార్లవద్ద ఆర్. కె. దాసు, (కమిషనర్) మంత్రిగారికి ఉప్పు ఉత్పత్తి విధానం చూపెట్టారు. తిరుగనాథ. మంత్రిగారు సింహాచలదేవాలయానికి వెళ్ళారు. అక్కడ ఆలయ మర్యాదలతో స్వాగత మివ్వబడింది. అనంతరం కలకత్తాకు వెళ్లారు.

సరదాకైసర్కసు పులితో చేరలాటం

పదమూడేండ్ల కుర్రవానికి ప్రాణాపాయ స్థితి

వేలూరు, అక్టోబరు 23: ఒకానొక సర్కసు పులి ఇవాళ మధ్యాహ్నం ఇక్కడ ఒక పదమూడేండ్ల కుర్రవానిని నెడాపుడా బరికి పెట్టి గాయపరిచింది.

కొత్తగా ఈ ఊరికి వచ్చియున్న ఒక సర్కసు కంపెనీని చూచి రావలెనని ఉబలాటంతో అది విడిసియున్న చోటికి వెళ్లిన తిమ్మయ్య అనే ఒక కుర్రవాడు ఊరికే ఉండబట్టలేక సర్దాకై అక్కడ వున్న ఒక పంజరంలోని పులితోకను పట్టేశాడు. ఎంతకేముంది? యీ అవమానాన్ని భరించలేక ఆ పులి కాస్తా ఒక్కదూకున తిమ్మయ్యమీద పడి లంకించుకొని గోళ్ళతో తెగబరికి పెట్టింది.

పాపం, తిమ్మయ్య ఇప్పుడు ఆస్పత్రిలో ప్రమాదస్థితియందున్నాడు.

మదరాసు, అక్టోబరు 24: ఎస్ ఆర్. వెంకటరత్నం పాల్గొనగ శేరణాలయం ద్వితీయ వార్షికోత్సవం 25 తేదీ సాయంత్రం 5 గంటలకు సమాజదివనం 135 అన్నాపిళ్లైవీధివద్ద జరుగుతుంది. విద్యామంత్రి శ్రీ యం. వి. కృష్ణారావుగారు అధ్యక్షతన సభ జరుగుతుంది. విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీమతి ఎ. సి. శ్రీనివాసన్ ఉపన్యసిస్తారు.

మూంబుర్రోడ్‌లో సేవాసమాజం వద్ద గ్రామోద్ధరణ మంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు 25 తేదీ సా 5-30 లకు నగరంలోని వివిధ సంస్థలకు "శర్" పొట్లాలను పంచిపెడతారు.

కార్మిక సంబంధాల బిల్లు

వచ్చేపార్లమెంటు సమావేశంలో విచారణకు రాదు

న్యూఢిల్లీ అక్టోబరు 23: కార్మిక సంబంధాల బిల్లు వచ్చే పార్లమెంటు సమావేశంలో విచారణకు రాదు. బిల్లు అంత్య ముసాయిదా అప్పటికి సిద్ధం కాదని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది. ఈ బిల్లుపందలి లోపాలను తొలగించడానికి అనేక కార్మిక సంస్థలు, యజమానులు సూచనలు చేశారు. ఈ సూచనలను విచారించడానికి నెనెటాలో కార్మిక సభ 7 గురితో కూడిన ఒక అడ్‌హాక్ కమిటీని యేర్పరిచింది. సూచనల నన్నిటిని ఈ అడ్‌హాక్ కమిటీ పరిశీలించి, బిల్లులో మార్పులు సూచించి బిల్లు ముసాయిదాను తయారుచేస్తుంది. నవంబరులో జరిగే కార్మిక మంత్రులసభ ఈ ముసాయిదాను పరిశీలించిన మీదట తుది ముసాయిదాను తయారుచేసి పార్లమెంటు యెదుటవుంచుతారు. శ్రీ గిరిగారు సూచించిన సవరణలను కార్మికుల ప్రతినిధులు, యజమానుల ప్రతినిధులు స్థూలంగా అంగీకరించారు. నిర్బంధ మధ్యవర్తిత్వం స్థానే ఉభయపక్షాలు ఏకంగా చేరమాడే పద్ధతిని గిరిగారు అభిమానిస్తున్నారని తెలుస్తున్నది. కార్మికులకు సంబంధించిన ఒక్క చట్టం మాత్రం అనగా కనీస వేతనాల చట్టం సవరణ మాత్రము వచ్చేపార్లమెంటు సమావేశంలో విచారణకు వస్తుందని అభిజ్ఞవర్గాలంటున్నారు.

ఖోస్లా కమిటీ సిఫార్సుల పరిశీలనకు సంఘం

నియమించినట్లు హైదరాబాదు ముఖ్యమంత్రి ఉద్ఘాటన

హైద్రాబాదు, అక్టోబరు 22:-0-0
కొండ ప్రాజెక్టు, కృష్ణా - 25-0-0
ప్రాజెక్టులను గురించి ఖోస్లా 52-8-0
వారు చేసిన సిఫార్సులను మ 10-8-0
పరిశీలించుటకు ఒకసంఘం ని-12-0-0
బడిందని హైదరాబాదు 18-0-0
మంత్రి రామకృష్ణారావుగారు 93-0-0
పి. టి. ఐ

1940 పార్టు వి-8, కూపన్ డీలర్సు, అక్టోబరాబాద్ సెకండ్ సెలెక్షన్ లిమిటెడ్ ఐదో పియర్ స్వాధీనములోనున్న కొరకు వివరములకు: BURR, Koyapetta Narsapur. (W. G. Dt.)

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

దక్షిణ రైల్వేవారికి కావలియున్న 1,11,100 కొబ్బరి చిప్పలు, వెల వాయిదాలమీద వెలిసిన యిచ్చుటకు సీలువేసిన టెండర్లను పెరంబూరు, దక్షిణ రైల్వే, కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు వారిచే 10-11-1952 తేది మధ్యాహ్నం 3 గంటలవరకు దాఖలు చేసికొనబడి, ఆ దినమునే తెరువబడును.

టెండర్లు నిర్ణీత షెడ్యూలులోనే దాఖలు చేసికొనవలెను. పై ఫారము 1-కి రు. 2/- వంతున సాముగా లేక మనియార్డరుగా చెల్లించి, మద్రాసు-23 పెరంబూరు, కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు వారినుండి పొందవచ్చును. ఈ సొమ్ము వాపసు చేయబడదు. సొమ్ము పంపువారు వారి పూర్తి పేరు, అడ్రసు తెలుపవలెను. మరొక విధముగా పంపిన రెమిటెన్సు అంగీకరింపబడదు. టెండరు ఫారములు వి. పి. పి. ద్వారా పంపబడవు.

టెండరు ఫారములు యితరులకు మార్చగూడదు, 10-11-1952 తేది మధ్యాహ్నం 3 గంటల పైన వారి చేయబడవు.

ఎస్. కె. పర్కు షాపు,

సంకీర్ణ సుచిలీపట్నము.

అజమాయిషీ ఉత్తర్వుల (ప్రకారం) శ్రేమలవృత్తీయ కళాశాలయొక్క

నడపింపుటకు మేనేజింగ్ ఏజెన్సీగా

బియ్యం కంట్రోల్

అవసరమైన రిమ్యూనరేషన్‌తో 1952 అక్టోబరు దరఖాస్తులు కోరబడ్డాయి. గృహ పూర్తు, సంకేతిక, పరిపాలనా కంట్రోలులతోలగియు. రిజిస్టరయిన ఇంజనీరు ప్రభుత్వంవారు ఖాస్తు చేయవచ్చును. శ్రేమలలో గోశేషాదులం. బి ఏ., కార్యదర్శి. నెం. 8, మచిలీపట్నం.



టెండరు నోటీసు

గుంటూరు జిల్లా నర్సారావుపేట తాలూకా శ్రీ కోటప్పకొండ దేవస్థానము తా॥ యీదినువ వివరించిన పనులకుగాను యీదినువ సంతకము చేసిన వారిచే 30-10-52 తేది ఉదయము 10 గంటలవరకు సీలు వేసిన టెండర్లు అందుకోబడునని యిందుమూలముగా తెలియపరచడమయినది.

పని వివరము.	ఎస్టిమేటు మొత్తము.	డిపాజిటు మొత్తము.
(1) కొండపై ఆఫీసు డాబాపై గది కట్టుటకు	1,960-0-0	97-8-0
(2) శ్రీ పాలంకేశ్వరస్వామివారి గుడిదరినియున్న అరుగుపై యాత్రికులకు షెడ్డు వేయుటకు	1,784-0-0	90-0-0

ప్రతి టెండరుతోబాటు డిపాజిటు వెల్లించిన రశీదు జతపరచవలెను. ఇతర వివరములు నరసారావుపేటలో యున్న దేవస్థానం ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

(నరసారావుపేట.) 22-10-52.

పెనుమెత్స సత్యనారాయణరాజు, మేనేజరు, కోటప్పకొండ దేవస్థానం.

ఎరుపు రింగును గమనింపుడు.

క్రొత్త

సూపర్ ఇండియా

సహకార స్టోర్సులకు కొత్త స్కీము

బాపట్ల తాలూకా సబ్ రిజిస్ట్రారు సూచన

నీరాల, అక్టోబరు 18: బాపట్ల తాలూకా కోఆపరేటివ్ సబ్ రిజిస్ట్రారు కె. వి. బలవరాయ చౌదరిగారు కోఆపరేటివ్ స్టోర్సులకు ఒక కొత్త స్కీము నూచించారు. దీని ప్రకారం స్టోర్సువారే పంపత్సరానికి ఒకేమారు స్టోర్సు సభ్యులందరికి పంపత్సరమున కావలసిన భాండములు, తినుబండారములు, చెనేత వస్త్రములు సాధ్యమైనంత చౌకలోకొని, విల్వసేవి గిట్టించుపుధరకు, మార్కెటు వలల కంటే తక్కువధరకు సంవత్సరం పొడుగునా సప్లయి చేయాలి ఇది వీరలకు న్యాయతగతివారికి చాలా ఉపయోగముగా ఉండగలదు. అని వారన్నారు. వేటపాలెం కోఆపరేటివ్ స్టోర్సు డైరెక్టర్ల సమావేశంలో వారీ సూచన చేశారు. దానికి స్టోర్సు డైరెక్టరులు ఆమోదం తెలిపారు.

(స్వ. వి.)

చీరాల బట్టల వ్యాపారంలో మాంద్యం

డబ్బుకు వర్తకుల కటకట

చీరాల, అక్టోబరు 20: ఈ వూరిలో బట్ట, నూలు వ్యాపారం చాలా మందగించింది. దుకాణాలలోని సరుకు అమ్మకములు లేకపోగా వచ్చే సరుకు వచ్చిపడుతున్నది. ఈ వూరు రైల్వే స్టేషనులో సుమారు 10 లక్షలు కిమ్మతు చేసే సరుకు విడుదలకాక నిలిచి వున్నదని తెలిసింది. పాపులలో సుమారు 50 లక్షలు కిమ్మతుచేయు సరుకు నిలవ తేలి వున్నదంటున్నారు. వర్తకులు ద్రవ్యమునకు కటకట పడుచున్నారు. కొన్ని పాపులలో పని లేక, సుమారు 25 సుమాస్తాలను పనిలోనుండి తొలగించినట్లు వినికిడి. నూలు, మిల్లుగుడ్డలు కంట్రోలు రేటుకంటె నూటికి 10 రూపాయలు తక్కువ చేసి అమ్ముతామన్నా కొనేవారు లేరట.

మిల్లు ధోవతులు చీరెలమీద ధరల కంట్రోలు తొలగించినా చేనేత వస్త్ర వ్యాపారస్థితి పూర్వమువలెనే వున్నది. పూర్వం 60 నెంబరు 7 గజ 48 యించి చీర 1-కి రు. 12/-లుకు అమ్ముగా, యిప్పుడది రు. 9/-లుకు యిస్తామన్నా కొనేవారు లేరు.

(స్వ. వి.)

కాటూరు గ్రామంలో పిడుగుపాటు: ఒక స్త్రీ మరణం

కాళహస్తి, అక్టోబరు 22: ఈ తాలూకా కాటూరు గ్రామంలోనిన్న సాయంత్రం కుండపోతగా 4 దుక్కలపై చిలుకువర్షం కురిసింది. ఒక ఏనాది గుడిసెపై పిడుగుపడి, ఒక స్త్రీ తక్షణం మరణించింది. గుడిసెలో మిగతా వాళ్లందరూ, ఒక గంటసేపు స్పృహ లేకుండా పడిపోయారు.

హరిజనాభ్యుదయం కాంగ్రెసవల్లనే సాధ్యం

ఒంగోలులో కృపాలనీ ఉద్బోధ

ఒంగోలు, అక్టో 22: హరిజనులను ఉద్ధరించేది కాంగ్రెసేనని, ఇతర పార్టీల మాయమాటలను హరిజనులు విశ్వసించరాదని ఆంధ్రరాష్ట్ర నిమ్నజాతుల మీద కార్యదర్శి, జి. కృపాలనీగారు గురువారం నిక్కచ్చి అన్నారు.

ఒంగోలు తాలూకా నిమ్నజాతుల మీద కార్యకర్తల సమావేశం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకూలీ కాంగ్రెస్ అధ్యక్షుడు వి. సి. శేషయ్యగారి అధ్యక్షతను నిన్న జరిగింది. కృపాలనీగారు సభను ప్రారంభించారు. మీడియా సరసంహారమూర్తిగారు జాతీయపతాకమును ఎగురవేశారు. అన్నివిధములా నష్టపడిన హరిజన నిమ్నజాతుల శాశ్వత ఉద్ధరణం ప్రభుత్వం అండగా వుంటే తెలిప్పు అనధికారులవల్ల యేమి జరుగనేరదు. కమ్యూనిస్టులు హరిజనులకు యెలుపంగాను సహాయం చేయకపోగా ప్రభుత్వం చేస్తున్న అనేక సహాయాలకు అడ్డుతగులుతున్నారు. హరిజనులే పేదలు కారని, యితర కులాలలో కూడా పేద లున్నారనీ, వారిని కూడా హరిజనులతో సమపాటిగా చూడాలనీ వాదిస్తున్నారు. హరిజన హాస్టల్సును నిర్మూలించమని హరిజన సబ్ కలెక్టరును ప్రోద్బలం చేశారు. పేదలను పనిముట్లుగా ఉపయోగించుకొని అధికారాల కెగబాకుదామనే ఈ పార్టీ ఉద్దేశం. పేదల నాదరించుటం కాదు. యిక యితర పార్టీల పీఠాకోక చిలుకరంగులు మనం చూస్తూనే వున్నాము. ప్రభుత్వం కొన్ని సంవత్సరాలు ప్రత్యేకదృష్టిని సారించకపోతే హరిజనులకు ముక్తి లేదు. హరిజనులు తమ శక్తిని తాము గుర్తించుకొనువరకు, తోడిమానవులతో సమానప్రతిపత్తినందువరకు ప్రభుత్వానికి ఎంతమాత్రం భారం కాగూడదు. ప్రభుత్వ వ్యతిరేకులు చేయు ప్రచారములకు తమ పలెలలో ఎట్టి తావు ఇవ్వరాదు. బాలబాలికలకు చదువు చెప్పించాలి. గాంధీజీ నాయకత్వాన కాంగ్రెస్ హరిజనులకు చేసిన మహదుపకారాల ఫలితంగా నేడు హరిజనులలో అనేకులు ఉన్నతోద్యోగములు కావడానికి అవకాశాలు లభించినవి. హరిజనులు కాంగ్రెస్‌కు, కాంగ్రెస్ ప్రభుత్వానికి అండదండగా వుండి, తమ కృతజ్ఞతను నిరూపించుకోవాలి. అని కృపాలనీగారు ఉద్బోధించారు.

తర్వాత హరిజనోద్ధరణ కార్యక్రమంలో ప్రభుత్వం పూర్తిగా జోక్యం చేయకపోగా, అనేక యిబ్బందులకు సరిచేయుట జరుగుచున్నదనీ, వెంటనే ప్రభుత్వం పరిశీలించి హాస్టల్సుకు నిండుగ్రాంటు యివ్వాలనీ తీర్మానించారు. రాజాజీ ప్రభుత్వంలో విశ్వాసం ప్రకటించారు హరిజనులు వ్యవసాయకూలీ కాంగ్రెస్‌లో చేరి బలపర్చవలసిందిగా తీర్మానించారు. ఒంగోలు హరిజన బాలురవసతిగృహమును నిర్మూలించుటకు గతమున్సిపల్ కౌన్సిల్ చేసిన అవకతవక పనులను ఖండించుచూ, కొత్తకౌన్సిల్ యీ హాస్టలుకు నిండు ప్రోత్సాహము నివ్వవలసిందిగా కోరుతూ తీర్మానించారు. జి. అబ్బాయిగారి అభివందనాలతో సభ ముగిసింది.

వీరవరంలో అంబలిదానం

వీరవరం, అక్టోబరు 20: ఈ గ్రామంలో 10వ తేదీ లగాయతు ప్రతిరోజూ ఉదయంపూట సుమారు మూడు పందల పేదలకు శ్రీ బాలభక్తబృందార్త సేవక సంఘమువారు అంబలిపోయుచున్నారు. శ్రీ కూన్ నల్లాన్ చక్రవర్తుల సంపత్ కుమార రామానుజాచార్యులవారి భార్య తాయారమ్మ, కాకర్ల పూడి సుబ్బరాజుగారి భార్య నరసయ్యమ్మ అయ్యగార్ల అగ్రార్యమున విద్యార్థులు తోటబదర్సు, వారి తీరిక కాలమున గ్రామమంతయూ తిరిగి చందాలు వసూలు చేసి యీ కార్యక్రమమును జరుపుచున్నారు.

డాక్టర్ కనకరాజుగారికి సన్మానము

రాజమండ్రి, అక్టోబరు 20: ఆంధ్ర విశ్వవిద్యాలయ సిండికేటు సభ్యుడుగా ఎన్నికైన కెప్టెన్ టి. కనకరాజు (యఫ్. ఆర్. సి. యస్.) గారికి నిన్న నిక్కడ సన్మానము జరిగింది. మంగళ వాద్యములతో డాక్టరుగారినీ, సభాధ్యక్షుడు పూదూరి శ్రీనివాసరావుగారినీ శ్రీ మార్కండేయస్వామి ఆలయము నకు తీసుకువెళ్లి అభిషేకములు చేయించి, పండితులతో వేదోక్త ఆశీస్సులనిప్పించారు. సాయంత్రము వీరేశలింగ పుర మందిరములో బహిరంగసభ కర్రాశి సిద్ధేశ్వర పీఠాధిపతులు త్రివిక్రమరామానందభారతులవారుక్క, అప్పారావు, శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రులవారి రాయక్క ఆశీస్సులతో ప్రారంభమైనది. రామణకవి, హరోతా సంకట్రామశాస్త్రి, చిలుకూరి వీరభద్రశాస్త్రి, యాయుంగారి మల్లికార్జున శాస్త్రి, జి. యస్. యన్. ఆచార్య, పింగళి సంకట్రామయ్య, చెరుకూరి వెంకటనరసింహం, భీమిడిపాటి కామేశ్వరరావు, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, కవికొండల సంకట్రావు, తిరువళ్లి వెంకటప్పయ్య, శ్రేష్ఠి, పోలవ బాపయ్యగార్లు కనకరాజుగారిని ప్రశంసించారు. వి. కమలాకర పార్టీ పాట కచేరితో సభ ముగిసింది. (స్వ. వి.)

సత్వరం ఆంధ్రరాష్ట్రసాధనకు విద్యార్థులు ఆచరించవలసినకార్యక్రమం

అఖిలాంధ్ర విద్యార్థి కన్వెన్షన్ తీర్మానం 17 మంది సభ్యులతో ఐక్యకార్యాచరణ సమితి ఏర్పాటు

బందరు, అక్టోబరు 20: ప్రతి పాఠశాల, కళాశాల, విద్యార్థులు ఉత్సవాలు, బహిరంగసభలలోనూ "వంటనే ఆంధ్రరాష్ట్రం యేర్పాటుకావాలి" అని తీర్మానాలు చేసి, పదేపదే తీర్మానాలను కేంద్రప్రభుత్వానికి పంపాలి తక్షణం ఆంధ్రరాష్ట్రం కావాలని కోరుతూ, భారత ప్రతినిధులను పంపదలచిన రాజ్యసభ పత్రంపై ఉపాధ్యాయులు, విద్యార్థులు, విరివిగా సంతకాలు చేయాలి. స్వామి సీతారాం ఢిల్లీలో నిరాహారదీక్షను ఆపుచేయాలనీ ప్రాంతాలలో ఘనమైన స్వాగతమిచ్చుటకు యేర్పాట్లు చేయాలి. సాధ్యమైనంతవరకూ, విద్యార్థులు, ప్రజలనుండి విరాళాలు ప్రోగుచేసి, విద్యార్థుల రాష్ట్రసాధన కమిటికిపంపి ఆర్థికంగా సహాయం చేయాలి" అని మొన్న మధ్యాహ్నం ఆంధ్రకేసరి ఆఫీసులో, భీమవరంలోని అఖిలాంధ్ర విద్యార్థి ఫెడరేషన్ ఆహ్వానసంఘాధ్యక్షులను వి. ఆర్. తూబాటిగారి అధ్యక్షతన జరిగిన అఖిలాంధ్ర విద్యార్థిక కన్వెన్షన్‌లో, రాష్ట్రసాధన విషయమై విద్యార్థులకర్తవ్యాన్ని నిర్దేశిస్తు తీర్మానం చేశారు.

ఈ సభకు ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు, కర్నూలు నెల్లూరు జిల్లాలనుండి విద్యార్థులు హాజరైనారు. భీమవరం కన్వెన్షన్ చేసిన తీర్మానాలను, యీ సభవారు ఆమోదించాలా లేదా? అన్న విషయంపై తీవ్రవాదోపవాదాలు జరిగాయి. భీమవరం సభకు చాలా విద్యార్థి సంఘాలకు, ఆహ్వానాలు రానందున అందరు విద్యార్థులు సభకు హాజరుకాక పోవడం చేత, అది విద్యార్థి ప్రాతినిధ్యం సభిగా పరిగణించి వీలు లేదని, ఆ తీర్మానాలు విద్యార్థులకు ఆచరణయోగ్యం కావని, వాగ్వాదాలలో పాల్గొన్న పలువురు చెప్పారు. తర్వాత, భీమవరం తీర్మానాల ప్రసక్తి యుక్తమైనదేనని, యీ కన్వెన్షన్‌లో ప్రత్యేకతీర్మానాలు చేయాలని, ఏకగ్రీవాభిప్రాయానికి వచ్చి, ఈ సభకు హాజరైన ఆరు విద్యార్థి సంఘాలనుండి 12 మంది, మూడు సంఘాల అధ్యక్షులకు, మొత్తం 15 మందితో కార్యవరణ కమిటీ నియోగించాలని తీర్మానించారు. ఆ కమిటీ సూచనలప్రకారం, పైన పేర్కొన్న తీర్మానాలతోపాటు, యీ దినువ తీర్మానాలను గూడా ఆమోదించారు.

రాష్ట్ర డెమొక్రటిక్ విద్యార్థి యూనియన్, రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్, రాష్ట్ర సమాజవాది యువక సభ, రాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు రాష్ట్ర విద్యార్థిసమ్మేళనం, రాయలసీమ విద్యార్థి సంఘములనుండి 17 మంది సభ్యులలో ఐక్య విద్యార్థి ఆచరణసమితి నొకదానిని సభవారు యేర్పాటుచేశారు.

తీర్మానాలు: హరిజనపత్రిక సంపాదకులు, కె. మధుసూదనాలా, అడివి బాపిరాజు, వేపా కృష్ణమూర్తిగారల మరణానికి సభవారు సంతాపము వెల్లడించారు,

రాష్ట్ర సత్యాగ్రహ ఉద్యమాన్ని నడుపుతున్న స్వామి సీతారాం ప్రభృతులను అభినందించారు. ఆంధ్ర రాష్ట్ర సత్యాగ్రహులయెడ, ఆంధ్ర పత్రికకు నెడ, రాష్ట్ర ప్రభుత్వం వారు అనుసరించిన వైఖరిని తీవ్రంగా ఖండించారు. స్వామిసీతారాం ఢిల్లీలోనూ, పొట్టి శ్రీరాములు, మద్దిలేటిగారలు మద్రాసులో జరిపే ప్రాయోపవేశ దీక్షను గుర్తించి, ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని విలంబన చేయకుండవల్ల, వారి ప్రాణాలకు హాని జరిగియెడల, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాల్సి వస్తుందని, సభవారు హెచ్చరించారు.

ఆంధ్రరాష్ట్రానికి సంబంధించిన ముఖ్యవిషయాలపై ఏకాభిప్రాయానికి వచ్చి, ఐకమత్యంతో కృషిచేయవలసిందిగా, వివిధ ప్రజాసంస్థలకు, నాయకులకు, మేధావులకు సభవారు విజ్ఞప్తి చేశారు. కృష్ణాపెన్నాయను నిరసిస్తూ నందికొండ, సిద్ధేశ్వరం, పులిచింతల ప్రాజెక్టులను నిర్మించవలెనని, మద్రాసుప్రభుత్వాన్ని కోరారు.

బహిరంగసభ

అఖిలాంధ్ర విద్యార్థి కన్వెన్షన్ యూజమాన్యమున నేటిసాయంకాలం, స్థానిక మున్సిపల్ పార్కులో సి. సీతారామరెడ్డిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. పి. తిమ్మారెడ్డి ఎం. ఎల్. ఏ. గారు ప్రసంగిస్తూ 'రాష్ట్రం రాష్ట్రం' అని గొంతుచించుకొని అరచినంతమాత్రాన రాష్ట్రం రాదని, రాష్ట్రానికి సంబంధించిన అన్ని విషయాలు, సూటుగా తేలినప్పుడే రాష్ట్రంవస్తుందని అన్నారు. రెంజేంద్ర క్రితం ప్రకాశంగారు చేసిన సూచనలు బాగానే ఉన్నవని చెప్పారు. రాయలసీమవాసులకు ఒక్కరాయితో కూడిన ఆంధ్రరాష్ట్రమే కావాలని అన్నారు.

విద్యార్థులు రాజకీయాలను గురించి శ్రద్ధవహించవచ్చునుగాని, వారి నడువులు వచ్చి భవిష్యత్తును నాశనం చేసుకోతగదని సలహాయిచ్చారు.

పరిపాలనవిషయం ప్రస్తావిస్తూ, రాజాజీ హయాంలోగూడా లంచగొండితనం నిరూపణకు తేయబడినదనే విమర్శించారు. తరువాత ఎన్. వెంకటయ్యగారు ఉపన్యసించారు. (స్వ. వి.)

సందికొండ ప్రాజెక్టును ప్రణాళికలో చేర్చాలి

కాజగ్రామస్థుల సభలో తీర్మానం

కాజ, అక్టోబరు 20: నిర్వివాదాంశాలలో ఆంధ్రరాష్ట్రం వెంటనే ఏర్పాటుచేయాలనీ, నందికొండ ప్రాజెక్టును పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని యీ గ్రామస్థుల సభలో తీర్మానించారు. పలి వేటి భాస్కర రామమూర్తిగారు అధ్యక్షతన వహించారు. గండికోట, సిద్ధేశ్వరము, పులిచింతల ప్రాజెక్టులనుకూడా నిర్మించాలనీ, కె. సి. కెనాల్ వృద్ధిచేయాలనీ కూడా కోరారు. పెదనందిపాడు ఎనుదకాలవను త్వరలో తవ్వించాలనికూడా తీర్మానించారు.

తిరుపతి పురపాలక సంఘ ఎన్నికల తగాదా

తిరుపతి, అక్టోబరు 21: ఈ 14వ తేదీన జరిగిన స్థానిక పురపాలకసంఘ ఎన్నికలలో, ఒకటవ వార్డునుంచి పోటీచేసి ఓడిపోయిన యస్. వంకట సుబ్బయ్యగారు, చిత్తూరు ఎలెక్షన్ కమిషనర్ (సబార్డినేట్ జడ్జీగారి యెదుట పిటిషన్ దాఖలు చేస్తూ, సదరు పిటిషన్‌లో పేర్కొనబడిన మొదటి ప్రతివాది ఎస్; పి. నారాయణస్వామి ఎన్నికఅక్రమమని చెల్లనేరదని తీర్పిస్తు, వాదికి ఖర్చులు ముదరా యిప్పించాలని కోరాడు.

పిటిషన్‌లో పేర్కొనబడిన ఆరోపణల్లో ముఖ్యమైనవి: సదరు ఎస్. పి. నారాయణస్వామి 600/- లు అక్రమంగా ఖర్చుపెట్టే ముస్లింఓట్లు కొన్నాడని, ముస్లిం నాయకులందరిని సమావేశపరచి, ముస్లింలకు చుట్టూప్రహారీ గోడగలిగిన శ్మశానస్థలం యిప్పిస్తానని వాగ్దానం చేశాడని, ముస్లిం నాయకులు, మతిలిపయికంగా తమకున్న ప్రాబల్యాన్ని వినియోగించి ఓట్లు సంపాదించి పెట్టారని; కొంతమంది ఆడ ఓటర్లకు, చీరెలు నుగడిట్లకు ధోవతులు పంచిపెట్టాడని. ఆరోపణ చేశారు.

కార్తీక పౌర్ణమినాడు వీరుల ఉత్సవాలు

విజయవాడ, అక్టోబరు 21: కార్తీక పౌర్ణమినాడు ఆంగ్రులు వీరుల ఉత్సవాలు జరపాలని గుమ్మడిదల వెంకట సుబ్బారావుగారు ప్రాస్తున్నారు. వారి ప్రకటన ఈ విధంగా వున్నది:

కార్తీక పౌర్ణమి ఆంధ్రసాంప్రదాయంలో పవిత్రదినము. ఆ నాడు పల్నాటి సీమలోని కారెంపూడిలో ఆంధ్రపతాకకు బూజాదులిపి, పల్నాటి సీమలో నేకాకుండా, గుంటూరు మండల మంతలో వీరుల ఉత్సవం జరిపిస్తారు. పల్లెపట్టులలో వీరులను కొలుస్తారు. ప్రస్తుతం ఆంగ్రుల స్థితి యెంతో నిర్వీర్యంగా నున్నదో వేరే చెప్పనవసరము లేదు. యీ దుస్థితికి విరుగుడు, ఆంధ్రాభ్యుదయానికి రాజబాట, తిరిగి ఆంధ్రావని అంతలోను, ఊరూరా, ఇంటింటా కార్తీకపౌర్ణమినాడు వీరుల ఉత్సవాలు జరపడమే. ఆంధ్రకవులు, తమ రచనలలో వీరరసమును పోషించాలి. గాయకులు వాడవాడలా వీరత్వం ప్రబోధించాలి. ఆనాడు ఆంధ్ర వీరులైన గౌతమిపుత్ర, యజ్ఞశ్రీ శాతకర్ణి, రాజరాజనరేంద్ర, కృష్ణదేవరాయ, ప్రతాపరుద్ర, యుగంధర, రుద్రమదేవి, త్యాగరాయలు, నాగమ్మ, కోడి రామమూర్తి, ఆంధ్ర రత్నము, సీతారామరాజు, మున్నగువారిని ఉచితరీతిని స్మరించాలి. అప్పుడే మన తిరింపు.

నర్సరావుపేటలో బ్లాక్ మార్కెట్ చేసిన బట్టలవర్తకులకు శిక్ష

నర్సారావుపేట, అక్టోబరు 22: ఈ పట్టణంలో బట్టల వర్తక ప్రముఖులైన, మూనిశెట్టి కోటేశం, వారి కుమార్తు సత్యనారాయణగారలు, బట్టల వ్యాపారంలో బ్లాకుమార్కెట్ చేశారన్న నేరమునకు, స్థానిక స్పెషల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు, మేళ్ళచెరువు సత్యనారాయణగారు, యిరువురికి వెరి వయ్యి రూపాయలు జరిమానా, కోర్టు లేచు వంతవరకు శిక్షవిధిస్తూ మొన్న తీర్పు చెప్పారు. (స్వ. వి.)

చీరాలలో విపరీత వర్షములు

చీరాల, అక్టోబరు 18: ఈ వూరిలో మొన్న ఉదయం సాయంకాలము విపరీతముగా వానకురిసినది. ఈ రోజు సాయంకాలము 2 గంటలపాటు బాగా కురిసినది. ఈ ప్రాంతములో సుమారు 4 దుక్కలవాన కురిసినది.

చీరాలలో బియ్యం ధర పెరుగుదల

ఈ వూరిలో బియ్యం బాగా పనికొస్తున్నవి. కాని ధర యీ నెల 18వ తేదీకు నాటికంటె యిప్పుడు 52 పౌండులబస్తా 1 కి రు 14-10-0 వరకు పెరిగినది. ఇది మెట్టరకాలకు బియ్యం ధర. లేతిన్నా తినుబండారములు, సూరలు ధరలు ఇదివరకున్నా కొద్దిగా తగ్గినవి. (స్వ. వి.)

ఇంతవరకు పంచవర్ష ప్రణాళికలో చేర్చిన ప్రాజెక్టులు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, అక్టోబరు 23: ఆంధ్ర వలుగూలసుంచీ ప్లానింగుకమిషన్ వారికి ప్రతిరోజూ టెలిగ్రాములమీద టెలిగ్రాములు వస్తున్నట్లుగూడా తెలుస్తున్నది.

ఇంతవరకు పంచవర్ష ప్రణాళికలో నదీలోయ ప్రాజెక్టులను ఒక అయిదింటిని మాత్రం చేర్చారు. (1) కోసీ ప్రాజెక్టు (ముందటిదశ) దీన్ని నిర్వహించడానికి 66 కోట్ల రూపాయల ఖర్చు అంచనా వేస్తున్నారు. దీని మూలంగా 26 లక్షల 20 వేల ఎకరాలకు సాగు అవుతుంది. 40 వేల కిలోవాట్లు విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. (2) కోయ్‌నా ప్రాజెక్టు (ముందటిదశ) దీన్ని బొంబాయిరాష్ట్రంలో కృష్ణానదిమీద కడతారు. ఖర్చు 33 కోట్లు. 240 కిలోవాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. (3) నూదంబార్ ప్రాజెక్టు తాలూకు కృష్ణా కెనాలు. ఇది రాజస్థాన్, మధ్య భారతలకు సంబంధించింది. ఖర్చు 33 కోట్లు 75 లక్షల రూపాయలు. 12 లక్షల ఎకరాలు సాగు అవుతుంది. 80 వేల కిలోవాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది.

(4) రిహాండ్ ప్రాజెక్టు. దీన్ని ఉత్తర ప్రదేశ్‌లో కడతారు. ఖర్చు 35 కోట్ల రూపాయలు 240 వేలకిలోవాట్ల విద్యుత్తుఉత్పత్తి అవుతుంది. ఈ నాలుగు ప్రాజెక్టులను కట్టడానికి 200 కోట్లకు మించి ఖర్చు అయితే, ఇక ఐదో ప్రాజెక్టును కృష్ణానదిమీద కట్టడానికి 40 కోట్ల ధనం మాత్రం మిగలితేలుతున్నది. అయితే, ఈ అన్ని స్కీములోను, తిండిగింజలను సంపాదించుకుపోయుటకు ఏతోడ్పడే స్కీము గూడా ఈ స్కీము.

పోతే ఈ ప్లానుఅంతా అమలు జరగడానికి 2000 కోట్ల రూపాయలు కావలసి వున్నట్లు కమిషన్‌వారు అంచనా వేసారు. ఈ మొత్తం మిండుమలి దేశంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ఆదాయ, పెట్టుబడి ఆదాయం, తీసుకున్న అప్పులు విదేశాలు చేసిన సహాయం అంతా లెక్కకడితే, 13 వేల 75 కోట్ల రూపాయలు మాత్రం సమకూరెట్లుగా అంచనాలుగూడా వేసి వున్నారు. అంటే ప్లానుఅమలు జరపడానికి వేసిన డబ్బు అంచనాకు, ప్రభుత్వాలు సమకూర్చుకోగల ఆర్జన అంచనాలకు తేడా 331 కోట్లదాకా కన్పిస్తున్నది. అంటే 331 కోట్ల రూపాయలలోటు కన్పిస్తున్నది.

అయితే ఈ డబ్బును సమకూర్చుకోడానికి విదేశీసహాయం మీద ఆధారపడవలసిన అవసరం లేదనే కమిషన్ వారు అనుకుంటున్నారు. నేషనల్ సేవింగ్సుపద్ధతుల ద్వారాను, విదేశీ వ్యాపారాన్ని నియమించడం ద్వారాను, ఇన్సూరెన్సు కంపెనీ పద్ధనుంచి అప్పులు పుచ్చుకోవడం ద్వారాను, చిన్న పరిశ్రమలమీద పన్నులు విధించడం ద్వారాను, సాధించవచ్చునని ప్లానింగ్ కమిషన్‌వారు భావిస్తున్నారు. ముఖ్యంగా దిగుమతుల తగ్గించుకోవడం వల్ల 42 కోట్ల రూపాయలు గడించవచ్చునన్న ఆశే ఒకటి వీరికి వుంది.

పోతే ఇక దేశంలో పరిశ్రమలమీద గూడా గట్టి నిఘావుంచి ఉత్పత్తి పెరిగేటట్లు చూడాలని గూడా వీరు ఆలోచిస్తున్నారు. అన్నిరకాల ఉత్పత్తి రంగాల్లోను 1000 కోట్ల రూపాయల విలువగల సరుకు ఉత్పత్తి అయ్యేటట్లు చూడాలని కమిషన్‌వారి ఆశయంగా కన్పిస్తున్నది.

రాబడిపన్నుల వసూలులో రాష్ట్రాల సహకారం

న్యూఢిల్లీ, అక్టోబరు 22: రాబడిపన్నుల వసూలులో తోడ్పడవలసిందిగా కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలను కోరబోతున్నట్లు తెలుస్తున్నది. ముఖ్య ప్రాంతాల్లో రాష్ట్రప్రభుత్వాలు తమ తాసీల్దార్లను ఇన్‌కంటాక్సు డిపార్టుమెంటుతో కలిసి పనిచేసేట్లు చూడాలనీ, దీనికి ప్రత్యేకనియామకాలు ఉన్నవాళ్లను తీసుకోవాలనీ కేంద్రం అభిప్రాయపడుతున్నది.

అమ్మకంపన్ను, రాబడిపన్నుల ఎగవేతను అరికట్టేనిమిత్తం లెక్కలను జాగ్రత్తగా అంచనా వేయటం అవసరమనీ, అందువల్ల ఈరెండుశాఖలఉద్యోగులూ పరస్పరం సహకరించాలనీ చెప్పబడుతున్నది. అమ్మకంపన్ను అధికారులకు అమ్మకంపన్ను వసూలు చేసే అధికారులకు వ్యాపార స్థలాలలోకివెళ్ళే అధికారం వున్నది. రాబడిపన్ను అధికారులకు లేదు. అమ్మకంపన్ను అధికారులు తమ అధికారాన్ని ఉపయోగించి, నిజమైనలెక్కలే సమర్పించబడేట్లు చూడవచ్చును. అమ్మకపు వివరాలను అమ్మన్ను అధికారులు, రాబడిపన్ను అధికారులకు తెలియజేస్తే, వారివిషయాళ్ళకు ఎక్కువ ఉపయోగపడుతుంది.

ఇప్పటి వరకు పంజాబులో మోటారు బస్సులమీద పన్ను వాటి చార్జీ వసూళ్ళనుపట్టే వేయబడేది. ఇతర రాష్ట్రాలలో పన్నులుకూడా ఈ పద్ధతిలో వేయాలని సూచించ బడ్డది. (స్వ. వి.)

"కొరియా యుద్ధ విరమణ" త్వరలో సాధ్యం?

ఐక్యరాజ్య కార్యాలయం, అక్టోబరు 22: 1949 లో జెర్లిక్ దిగ్బంధం తొలగి పోయినట్లే, కొరియా యుద్ధ విరమణ రాయబారాలలో ఏర్పడిన ప్రతిష్టంభన కూడా తొలగుటకు రాయబారాల ద్వారా చిట్టిన పరిష్కారం అయే అవకాశం వుందని విషయజ్ఞులు అభిప్రాయ పడుచున్నారు.

కొరియా యుద్ధంలో తమకు సంబంధం లేదని రష్యా మొదట్నుంచీ వాదిస్తూ వస్తోంది గనుక ఈ రాయబారాలలో రష్యన్ ప్రతినిధులు పాల్గొనంగా బహిరంగంగా పాల్గొనరు. కాబట్టి ఈ రాయబారాలు జరిగితే తెర వెనుకనే జరగవలసి వుంటుంది. అక్టోబరు 16వ తేదీన కమ్యూనిస్టులు పోనుము 5 జాం 5 లో చేసిన యుద్ధ విరమణ ప్రతిపాదనలు ఆధారంగా ఒకంగీకారానికి కుదుర్చుకోవటం సాధ్యమేనంటూ రష్యా ప్రతినిధులు సమితిలో ఇచ్చిన పరిష్కారాన్ని దాన్ని బట్టి చూస్తే, బహుశః వారిట్టి రాయబారాలు జరగాలని వుద్దేశించాలనే వుద్

క్రీడారంగం

సంతోష్ ట్రోఫీ ఫుట్ బాల్

చెంగుమీరు, అక్టోబరు 23: సంతోష్ ట్రోఫీ నేషనల్ ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఈ వేళ మైసూరుజట్టు తిరువాన్కూర్-కొచిన్ జట్టును మూడు గోలుల తేడాతో ఓడించింది. (4-1). ఆటలో మొదటి నుంచీ మైసూరుదే పైచేయిగా ఉన్నది. ఇందులో నలుగురు ఒలింపిక్ ఆటగాళ్లు-బషీర్, వరదరాజ్ (గోలర్), వజ్రవేలు, షణ్ముగం-ఉన్నారు.

పోటీలకు హైదరాబాద్ జట్టు

హైదరాబాద్, అక్టోబరు 23: సంతోష్ ట్రోఫీ నేషనల్ ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు వెళ్లే హైదరాబాదు జట్టుకు మొయిన్ నాయకత్వం వహిస్తాడు. రాష్ట్రంలోని వివిధ జట్లనుంచి ఈ కిందివారిని ఎంచుకొనటం జరిగింది:

మొయిన్ (కెప్టెన్), అహమదుల్లా ఖాన్, అజీజ్, నూర్, పాట్రిక్, జనూల్, దొరస్వామి, రాయిన్, లతీఫ్, హబీబ్ సలాం, సలాంగౌస్, పెంటయ్య, అహమద్ హుస్సేన్, బద్రుద్దీన్, అస్గర్, యమానీ, సలాం.

ఇందులో అజీజ్, నూర్, మొయిన్‌లు ఒలింపిక్ జట్టులో ఆడారు.

గతంలోయే ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ పోటీలో హైదరాబాదు తరఫున ఈ క్రింది వారు పాల్గొంటారు. విజయరామరావు (కెప్టెన్), నాగారెడ్డి, మొయిన్ నవాజ్ ఖాన్, రంగారెడ్డి, తిమ్మారెడ్డి, నీలయ్య, రామనందర్, వజద్ హుసేన్.

హైదరాబాదు నగర కాలేజీల వాలీబాల్ టూర్నమెంటు ఫైనల్సులో నిన్న నిజాం కాలేజి జట్టు ఉస్మానియా యూనివర్సిటీ జట్టును ఓడించింది. (19-17, 15-8). (స్వ. వి.)

నేషనల్ టేబుల్ టెన్నిస్

బెంగుళూరు, అక్టోబరు 23: ఈనెల 26 నుంచీ నవంబరు 2 వరకూ జరిగే యింటర్ స్టేట్, నేషనల్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలు ఇందూరు (మధ్యభారత్)లో జరగబోతున్నవి. నేపాల్, సింహళం, 15 రాష్ట్రాలు ఇందులో పాల్గొంటున్నవి. ఇందులో ఇండియా నంబర్ వన్ టి. తిరువేంగడం (మద్రాసు), నంబర్ 2. కె. జయంత్ నెనక నంబర్ వన్ గా ఉన్నవి. శివరామన్ ప్రభృతులు ఇందులో పాల్గొంటారు.

మొదటి 3 రోజులు ఇంటర్ స్టేట్ పోటీలు, తరవాత 5 రోజులు నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీలు జరుగుతవి.

పోటీలలో మైసూరుజట్టు ఈ విధంగా ఉన్నది:-

పురుషులు: ఎం. వి. ఎస్. విఠల్ (కెప్టెన్), కె. నాగరాజు, కె. వి. రాజారావు, కె. శివదాసానీ, కె. వి. నారాయణన్.

స్త్రీలు: జె. తారాపూర్, ఆర్. భోత్రీవాలా.

జూనియర్: మహమూద్ సేట్.

మద్రాసు లీగ్ ఫుట్ బాల్

మద్రాసు, అక్టోబరు 23: నేడు మద్రాసు ఫస్ట్ డివిజన్ లీగ్ ఫుట్ బాల్ పోటీలలో సేతాజీ స్పోర్ట్స్ క్లబ్ జట్టు తిలక్ మోతీజట్టును మూడు గోలుల తేడాతో ఓడించింది. (4-1).

మద్రాసు కబడ్డీ టూర్నమెంటు

ఈ వేళ సైదాపేట, వై. యం. సి. ఎ. కాలేజీలో మద్రాసురాష్ట్ర కబడ్డీ ఎసోసియేషన్ వారు ఇన్విటేషన్ టూర్నమెంటును మొదలు పెట్టారు. నాగపూర్ లో మధ్యప్రదేశ్ వ్యాయామ వారం సందర్భంలో జరగే పోటీలకు మద్రాసు జట్టును ఎన్నుకు నేందుకు ఇవి ఏర్పాటయినవి. పోటీలలో యీ క్రింది 7 జట్లు పాల్గొంటున్నవి.

జె. యం. సి. ఏ. కంపానియన్ స్పోర్ట్స్ క్లబ్, మోహన్ రిక్రియేషన్ క్లబ్ 'ఎ', 'బి' జట్లు, ఆరణిబోర్డు హోమ్కూలు జట్టు, కొట్లూరు ఎస్. ఒ. డబ్లియూ జట్టు, తిలక్ వ్యాయామ మండల్.

ఈ వేళ వై. యం. సి. ఎ. జట్టు కంపానియన్ జట్టును 63 పాయింట్ల తేడాతో ఓడించింది. (98-35) తిలక్ వ్యాయామ మండల్ జట్టుకి మోహన్ రిక్రియేషన్ 'బి' జట్టు మీద వాకోవర్ లభించింది.

వై. యం. సి. ఏ. జట్టు:- ఆర్. వెంకట్రామయ్య, కె. మోహన్, ఎన్. పరమాత్మన్, పి. వంకటేశ్వర్లు, వి. ఎ. చౌదరీ, ఎన్. సత్యనారాయణ, వి. అదంకయ్య.

ధ్యాన్ చంద్ హాకీ టూర్నమెంటు

న్యూఢిల్లీ, అక్టోబరు 23: 25 సంవత్సరాలు ప్రపంచమంతటా అగ్ర హాకీ యోధుడుగా పరిగణించబడ్డ ధ్యాన్ చంద్ గౌరవచిహ్నంగా ప్రతి సం॥ ధ్యాన్ చంద్ హాకీ టూర్నమెంటును జరపటానికి ఇండియా నేషనల్ స్పోర్ట్స్ క్లబ్ నిశ్చయించింది. ఈ పోటీలు ఢిల్లీలో నేషనల్ స్టేడియంలో జరుగుతవి. మొదటిపోటీ నవంబర్ 2న జరుగుతుంది.

ఈ పోటీకి ట్రోఫీని భారత భూపైన్యాధ్యక్షుడైన జనరల్ కరియప్ప బహూకరించారు.

ఇంటర్ యూనివర్సిటీ జలక్రీడల పోటీలు

బొంబాయి, అక్టోబరు 23: సింధు శ్రీ ప్రతినిధి. జి. సి. మార్క్స్ నిన్న ఇక్కడ జరిగిన యూనివర్సిటీల జల క్రీడల పోటీలలో 400 మీటర్ల ఫ్రీస్టయిల్ (సాధారణ పద్ధతి) ఈతలో కొత్త ఆలిండియా రికార్డును స్థాపించాడు. 1500 మీటర్ల ఫ్రీస్టయిల్‌లో కూడా కొత్త రికార్డు నెలకొల్పాడు.

ఈ పోటీలో మహాత్మాగాంధీ మెమోరియల్ స్విమ్మింగ్ పూల్‌లు జరిగినవి.

ఫలితాలు:

100 మీటర్ల ఫ్రీస్టయిల్—జి. సి. మార్క్స్ సింహళం (1 ని. 6.1 సె) 200 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ (రెండు చేతులు ఒకేసారి కొట్టటం)—బి. పాండే, కలకత్తా (3 ని. 11.5 సె); 100 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్—బి. ఎస్. చంద్ నానీ, బొంబాయి (1 ని. 28.2 సె) 200 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ (వెలికిలా పడుకుని ఈత కొట్టటం)—బి. ఎస్. చంద్ నానీ (2ని.54.9 సె); 1500 మీటర్ల ఫ్రీస్టయిల్—జి. సి. మార్క్స్ సింహళం (22 ని. 12 సె); 100 మీటర్ల బాక్ స్ట్రోక్—బి. ఎస్. చంద్ నానీ (1 ని. 16.3 సె); 400 మీటర్ల ఫ్రీస్టయిల్—జి. సి. మార్క్స్, సింహళం (5 ని. 28.4 సె); డైవింగ్—ధర్మరాజ్, ఉస్మానియా యూనివర్సిటీ (152 పాయింట్లు).

శోభనాచల-ఆంధ్రరాష్ట్ర చెడుగుడు పోటీ పందెములు

నూజివీడు. అక్టోబరు 22: "15-11-1952 నుండి కృష్ణాజిల్లా-నూజివీడు తాలూకా-ఆగిరిపల్లిలో ఆంధ్రరాష్ట్ర చెడుగుడుపోటీ పందెములు జరుపబడును. అప్లికేషనులు-మచుపల్లి వెంకటసీతారామారావు, టూర్నమెంటు శేక్రటరీ ఆగిరిపల్లి (పోస్టు) పేరిట 30-10-1952 తేదీలో చేరవలెను. విన్నర్సుకు ఒక గొప్ప గోలింగ కప్పునూ యింకా విలువగల రజత పాత్రలనూ, రన్నర్సుకు స్పెషల్ కప్పులనూ యివ్వబడును. దరఖాస్తులతోపాటు ప్రతిటీమునూ భోజనముతో అయితే రూ. 12 లు నూ, భోజనము లేకుండఅయితే రు. 6 లు రుసుమునూ టూర్నమెంటు శేక్రటరీకి చేరవలెను." అని శేక్రటరీ మదుపల్లి వెంకటసీతారామారావు గారు తెలియపరచుచున్నారు. (స్వ. వి.)

పార్వతీపురం ఉపఎన్నిక

కాంగ్రెసు, కె. ఎల్. పి. పక్షాల ప్రచారం

పార్వతీపురం, అక్టోబరు 22: ఈ నియోజక స్థానం నుంచి శాసనసభకు జరగనున్న ఉపఎన్నిక సందర్భంలో కాంగ్రెసువారు విన్న చివ మెరంగీలో ప్రచార సభ జరిపారు. 20 గ్రామాలనుంచి దాదాపు 8 వేల ప్రజ వచ్చారు. కళా వెంకటరావుగారు కాంగ్రెసు విధానం గురించీ, పంచవర్ష ప్రణాళికగురించీ ప్రసంగించారు. మెపటికంటి తిరుమలరావు, ఆర్. ఎల్. నరసింహం, దాస్ గార్లు రాజాజీ నాయకత్వ ఆవశ్యకతనూ, కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించవలసిన అవసరాన్ని వివరిస్తూ ఉపన్యసించారు. తిరుమలరావు, కూర్మన్న, అప్పారావు గార్లు పార్వతీపురంలో వాడ్డువాడ్డనా సభలు జరిపి ప్రచారం చేస్తున్నారు. సంజీవరెడ్డి, వెంకట్రావు, తిరుపతిరావు, అల్లూరి సత్యనారాయణ, రామలింగరాజు గార్లు. స్థానిక కార్యకర్తలూ కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించవలసిన ఆవశ్యకతనూ ఉద్ఘాటిస్తూ ఎడతెగని ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ పన్నుల ప్రతిపాదనలను గురించి కె. ఎల్. పి. వారు చేస్తున్న విమర్శలకు సమాధానాలు ఇస్తున్నారు. ప్రజలు ఈ సభలకు విస్తారంగా వస్తున్నారు.

రంగాగారి ఆగమనం

ఎన్. జి. రంగాగారు కలకత్తా ఆమదాలవలసల మీదుగా ఇక్కడికి వచ్చారు. ఆమదాలవలసలో బి. రాజగోపాలనాయుడు (ఎం. పి.) కిల్లి అప్పల నాయుడు (ఎం. ఎల్. ఎ.) టి. రాఘవదాసు ప్రభృతులు వారికి గొప్పగా స్వాగతమిచ్చారు. కార్యవర్గసభలో రంగాగారు లోక సభలో ప్రసంగించారు. బాబా పరాంకుశం పరిచయవాక్యాలు పలికారు. భారతీదేవిగారు కూడ ఉపన్యసించారు. అక్కణ్ణుంచి రంగాప్రభృతులు ఈ వూరు వచ్చారు. వారిని మైలుపొడుగు ఊరేగింపుతో సభాస్థలికి తీసుకొనివెళ్ళారు. స్థానికుల తరఫున రంగాగారికి స్వాగతపత్రమివ్వబడింది. రంగాగారు ఉపన్యసిస్తూ కాంగ్రెసు ప్రభుత్వ కొత్త పన్నుల విధింపును తీవ్రంగావిమర్శించారు: ఈ పన్నులు రైతులకు నష్టదాయకమన్నారు. మంత్రులు కొందరు ఉద్యోగులు తమ అధికారాన్ని దుర్వినియోగపరచి కాంగ్రెసు అభ్యర్థికి తోడ్పడుతున్నారని విమర్శించారు. ప్రజలంతా కృషికార్ లోక్ పార్టీ అభ్యర్థికే ఓటివ్వాలని ప్రబోధించారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం అసెంబ్లీకి అనధికార తీర్మానం

మదరాసు, అక్టోబరు 23: ఈ సారి అసెంబ్లీ సమావేశంలో చర్చించే నిమిత్తం మరుసటి 17 అనధికార తీర్మానములు అసెంబ్లీ సెక్రటేరియట్‌కు అందాయి. సమావేశం రెండు వారాలు జరుగవచ్చును. ఈ తీర్మానములలో ఆంధ్రరాష్ట్ర నిర్మాణం గురించి ఒక తీర్మానం వుంది. నవంబరు 8 తేదీన వీనికి ప్రాధాన్య క్రమం నిర్ణయించబడుతుంది.

కమ్యూనిస్టులకు విదేశాల మద్దతు

ముఖ్యమంత్రి పునరుద్ఘాటన

మదరాసు, అక్టోబరు 23: ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారి ఇవ్వాళ పత్రికా విలేఖరుల గోష్ఠిలో భారత కమ్యూనిస్టుపార్టీ రష్యా, చైనా లాంటి విదేశాల సలహా సంప్రదింపులతో వ్యవహరిస్తోందని పునరుద్ఘాటించారు.

ఋజువు చేయటానికి సాక్ష్యాధారము ఏమీ లేకపోయినా ఈ విషయం సత్యం అనటానికి తగ్గట్టి సందేహం లేదని కూడ ముఖ్యమంత్రి అన్నారు.

"భారత కమ్యూనిస్టుపార్టీకి విదేశ సహాయము లభిస్తోందని మీరు తిరుపతిలో చేసిన ఆరోపణను ఋజువు చేయగలరా" అని ఒక స్థానిక కమ్యూనిస్టు పత్రిక విలేఖరి వేసిన ప్రశ్నకు ముఖ్యమంత్రి పై సమాధానం ఇచ్చారు.

భారత కమ్యూనిస్టు పార్టీకి రష్యా, చైనాలనుండి ధన సహాయం లభిస్తోందని తాను అనలేదని రాజాజీ అన్నారు.

"కమ్యూనిస్టుపార్టీ అంతర్జాతీయ సంస్థయనీ మొత్తం మీద నిర్ణయించబడే విధానములను బట్టి నడుస్తున్నదని" మరొక ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఒకరికొకరు సహాయం చేసుకోవలసిందే అందులో తప్పేమీ లేదు. భారత కమ్యూనిస్టు పార్టీతో తమకెట్టి సంబంధం లేదని రష్యా, చైనాలు చెప్పాయని కూడ తిరుపతిసభలోనే అన్నాను. ఇదైనా నేను దేశంలో జరుగుతున్న విషయం చెప్పాను అని వారన్నారు.

స్టాలిన్ ఇటీవల కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసులో చేసిన ప్రసంగం గురించి ప్రస్తావించి కమ్యూనిస్టు పార్టీల నడక గురించి తెలిసినవారు స్టాలిన్ విజ్ఞప్తిని నిర్లక్ష్యం చేయటం ఎట్లా అని ముఖ్యమంత్రి అన్నారు.

రాజాజీతో తమిళనాడు శ్రమజీవుల పార్టీ నాయకుని సమావేశం

మదరాసు, అక్టోబరు 23: ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారి ఇవ్వాళ పత్రికావిలేఖరులతో తమిళనాడు శ్రమజీవుల పార్టీ నాయకుడు శ్రీ రామస్వామి పడయాచిగారి పార్టీ సభ్యులు కాంగ్రెసులో చేరు సందర్భంలో తనను కలుసుకున్నారని చెప్పారు. దీనికి మంత్రివర్గ పునర్నిర్మాణమునకు సంబంధం లేదనికూడ వారన్నారు.

మంత్రివర్గ పునర్నిర్మాణం ఏమైనా జరుగుతుందా అనగా ఎందుకు? మంత్రిత్వానికి దరఖాస్తుదారు ఎవరన్నా వున్నారా అని ఎదురు ప్రశ్న వేశారు రాజాజీ. కాంగ్రెసుపార్టీలో ఎవరిన్నా కలిసి నప్పుడల్లా మంత్రివర్గ పునర్నిర్మాణం వుంటుందని అనుకుంటున్నారేమో అది తప్పు అభిప్రాయం అని ముఖ్యమంత్రి అన్నారు.

డిటెన్షన్ పద్ధతి ముఖ్యమంత్రి సమర్థన

మదరాసు, అక్టోబరు 23: ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారి ఇవ్వాళ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పైన లు పరీక్షలకుముందు సెలెక్షనుపరీక్ష జరిపి డిటెన్షన్ పద్ధతిని మరల ప్రవేశపెట్టుటను సమర్థించారు.

"తప్పే వారిసంఖ్య స్కూలుఫైనలు పరీక్షలో ఇంద్రీకరింప బడుతోంది. పరీక్ష ప్యాసు కాదని భావించబడే వారిని ముందుగ పరీక్ష పెట్టి డిటైను చేయబడతారు. ఇందువలనకూడ విప్పించటం ఒక ఫారములో జరుగుతోంది. ఈ తప్పే వారిసంఖ్యను, భారమును తగ్గించుటకు పైతరగతికి పంపులకు అర్హులు కాని వారిని నిలిపివేసే పద్ధతిని IV, V VI, ఫారములమీద పంపిణీ చేయబడింది. ఈ అధికారమును చాల జాగ్రత్తగ విద్యార్థులకు ఇబ్బందిలేకుండా వినియోగించ వలననికూడ వుత్తర్వు చేశాం."

"డిటైను చేయులకు ముందు విద్యార్థులను బయటవారిచేత పరీక్షింపచేయుటకుకూడ ఏర్పాటు చేస్తున్నాం".

ప్రస్తుతపు ఏర్పాటువల డిటెన్షనుల భారము మూడు సంవత్సరములకాలపు సంపిణీఅయి తుదిపరీక్షలో ఎక్కువ నుంది వుత్తీర్ణులయ్యే అవకాశంవుంది. అందరినీపంపి పరీక్షలలో లక్షమంది తప్పితే అదిమంచిదికాదు. ప్యాసుకాని వారిని అదేతరగతిలో మరొక సంవత్సరంవుంటె మరు సంవత్సరం ఆ విద్యార్థి తప్పకుండా పరీక్షప్యాసు కావచ్చును. మా అబ్బాయి నాలవ ఫారం ప్యాసుఅయ్యేస్థితిలో లేకపోతే అదేక్లాసును మరొక సంవత్సరం చదివించటమే మంచిదని నా అభిప్రాయం అని" ముఖ్యమంత్రి అన్నారు.

హరిజన విద్యార్థులకు విద్యావేతనాలు

మదరాసు, అక్టోబరు 23: ఈసంవత్సరం హరిజనవిద్యార్థులు, వెనుకబడిన జాతులకు చెందిన విద్యార్థులనుండి విద్యావేతనముల కొరకు విపరీతంగ దరఖాస్తులు వచ్చాయని ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారి విలేఖరులతో అన్నారు.

"ఇంతవరకు రు 5,55,000 విలువగల 4310 విద్యావేతనములను పునరుద్ధరించబడి హరిజనాభ్యుదయశాఖ డైరెక్టరుచే మంజూరుచేయబడ్డాయి. ఆయా జిల్లాలో హాస్టళ్ళలో లేకుండా బయటి విద్యార్థులకు పుస్తకాల వేతనములను పునరుద్ధరించే నిమిత్తం రు 2,74,000 లు ఇవ్వబడినవి. వెనుకబడిన విద్యార్థుల విద్యావేతనముల పునరుద్ధరణకు రు. 2 లక్షలు ఖర్చయింది. ఇంతవరకు హరిజన విద్యార్థులు హాస్టళ్లకు మొదటి వాయిదా రుసుములు చెల్లించుటకు రు. 5,70,000 లు ఖర్చు పెట్టబడింది. అల్లాగే వెనుకబడినజాతుల విద్యార్థులు మొదటి వాయిదా రుసుము చెల్లించుటకు రు. 67 వేలు ఖర్చయిందనికూడ ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఫ్రెంచి ఇండియా భూభాగాలు దేశంలో కలియాలి

రాజాజీ ప్రకటన

మదరాసు, అక్టోబరు 23: "ఇవ్వాళకాకపోతే రేపైనా ఇండియాలో విదేశ పాలిత భూభాగాలు ఉండటానికి వీల్లేదనే విషయాన్ని ఫ్రెంచి ప్రభుత్వాధికారులు గ్రహించవలసి వుంటుందని" ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారిగారు ఇవ్వాళ పత్రికా విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

పరిహర్తవులలో దొంగ సారాయి నడక కష్టాన్ను ఎగవేత గురించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పై విధంగా చెప్పారు:

"ఫ్రెంచి ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏకపక్ష ప్రభుత్వం కానందున రాయబారములు జరుగుటకు చిక్కుగావుంది. అది ఒక అనేక పార్టీలు కలిసిన ప్రభుత్వం. ఏ పార్టీకి ఒక నిర్ణయం చేసే ధైర్యం లేదు. అదే చిక్కుగా వుంది" అనికూడా ముఖ్యమంత్రి అన్నారు.

ఆంగ్లో ఇండియన్‌ల విద్యాసౌకర్యాలు

ముఖ్యమంత్రి వివరణ

మదరాసు, అక్టోబరు 23: గత నాలుగేళ్లుగ ఆంగ్లో ఇండియన్ స్కూళ్ళకు ఇస్తున్న గ్రాంటు పూర్వంకన్న 2 లక్షలు తగ్గించారనీ, 1952-53 లోకు 50 వేలు తగ్గించారనీ మన భారతప్రభుత్వం మీద ఆంగ్లో ఇండియన్ విద్యాసంస్థ అధ్యక్షుడు ఫ్రాంక్ ఆంథోనీ చేసిన ఆరోపణ పూర్తిగ తప్పనని ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారి చెప్పారు.

మదరాసు ప్రభుత్వచర్య రాజ్యాంగం సూత్రం 337 కి విరుద్ధంగ వుందని కూడ ఆంథోనీ అన్న మాటకు ముఖ్యమంత్రి రాజ్యాంగంలోని ఆ సూత్రమును ఉదహరించి ఇల్లా అన్నారు.

"ఆంథోనీ చెప్పండి శుద్ధ తప్పు. మదరాసు ప్రభుత్వం తప్పు ఏమీ లేదని రాష్ట్ర ఆంగ్లో ఇండియన్ విద్యాసంస్థ సభ్యుడు బ్రదర్ ఎలిజా మెయిల్ పత్రికకు లేఖ వ్రాయటం ముదావహం. 1946-47 మండి గత 6 సంవత్సరములలో ఏటేటా షుమారు 12 లక్షలు ఆంగ్లో ఇండియన్‌ల విద్యనిమిత్తం ఖర్చు పెట్టబడ్డాయి. గత 4 నెలలలో 2 లక్షలు తగ్గించామన్న మాట కేవలం అబద్ధం. 1952-53 కు బడ్జెటులో 1950 51 సంవత్సరంలో అయిన చివర ఖర్చునుబట్టి రు 11 లక్షల 35 వేలు కేటాయించ బడింది. ఈ కేటాయింపు అవసరాన్ని బట్టి మార్చుకోవచ్చును. అని కూడ అన్నారు.

నేటు ట్రాన్స్‌పోర్టు

ప్రభుత్వ బస్సు సర్వీసు ఉద్యోగుల కొరకు ప్రభుత్వం ప్రత్యేకంగ ఒక మెడికల్ ఆఫీసరు నియమించ బడ్డారని ముఖ్యమంత్రి చెప్పారు.

పిల్లలు, స్త్రీల ఆస్పత్రిలో × రేయంతి పరికరములు అమర్చబడిన వని కూడా వారు తెలియచేశారు.

అల్పకాలీన వైద్యశిక్షణ

"అల్పకాలిన వైద్యశిక్షణా తిరగతిని ఏర్పాటుచేయ విషయమై ఇంకా నిర్ణయానికి రాలేదని" ముఖ్యమంత్రి అన్నారు.

అట్టి తిరగతి అంటే నాకు ఇష్టమున్నప్పటికీ నాకు వున్న సాంకేతిక సలహాదార్లకు దీర్ఘకాల తిరగతులమీద నే మోజు ఎక్కువగ వుంది అని కూడా వారన్నారు.

క్షామనివారణకు కేంద్రసహాయం

మదరాసు, అక్టోబరు 23: "క్షామ నివారణ కొరకు కేంద్ర ప్రభుత్వమును పదికోట్ల రూపాయలు సహాయం చేయవలసిందిగా అడిగాం. ఈ విషయమైదారులూ ఏమి జరిగింది తెలియలేదు. అది ఇంకా ఆలోచనలో నే వుంది. దీనికి ఆర్థికమంత్రుల సమావేశమునకు ఏమి సంబంధం లేదనో ముఖ్యమంత్రి ఇవ్వాళే పత్రికా విలేఖరులతో చెప్పారు.

కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ

మదరాసు, అక్టోబరు 23: కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నవంబరు 2 తేదీ సా. 5-30 లకు రాజాజీహాలువద్ద సమావేశమౌతుంది. ఈ సమావేశంలో అసెంబ్లీలో చర్చకు రానున్న బిల్లులు, చేనేత పరిస్థితి మొదలైన విషయాలపై చర్చజరుగుతుంది.

ఆరోజునే మధ్యాహ్నం 3-30 గంటలకు పార్టీ కార్యవర్గం సమావేశమవుతుంది.

కళాశాలల అధీనమున వుంచబడింది. వెనుకబడిన విద్యార్థుల విద్యావేతనముల పునరుద్ధరణకు రు. 2 లక్షలు ఖర్చయింది. ఇంతవరకు హరిజన విద్యార్థులు హాస్టళ్లకు మొదటి వాయిదా రుసుములు చెల్లించుటకు రు. 5,70,000 లు ఖర్చు పెట్టబడింది. అల్లాగే వెనుకబడినజాతుల విద్యార్థులు మొదటి వాయిదా చెల్లించుటకు రు. 67 వేలు ఖర్చయిందనికూడ ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఆహారధాన్యాలకు అమ్మకాలపన్ను మినహాయింపు

ముఖ్యమంత్రి అభిప్రాయం

మదరాసు, అక్టోబరు 23: "అమ్మకాలపన్నునుండి ఆహార ధాన్యములను మినహాయించటవల రాష్ట్ర ప్రభుత్వ ఆదాయమునకు చాల నష్టం రావటం తప్ప వినియోగ దార్లకు లాభం ఏమీ వుండదు" అని ముఖ్యమంత్రి అన్నారు.

"వాకు ఆదాయం తగ్గటం తప్పితే ఆహార పదార్థాల ధరలు ఏమీ తగ్గవు" అని కూడ వారన్నారు.

"చూడండి. ఉప్పునీరు పన్ను తీసివేశాం. కాని ఉప్పుధర ఏమీ దగ్గలేదు. యాభాయికి మూడు దమ్మిడీల పన్ను తగ్గించినందున బియ్యం గాని, జొన్న గాని మరేవస్తువు ధర గాని తగ్గదు. అది మధ్యదళారీల చేతిలోకి పోతుందని రాజాజీ చెప్పారు.

"ఆహార పదార్థములపై అమ్మకం పన్ను వేయటం అప్రియంగ వుండవచ్చును కాని మీరు దురభిప్రాయమునకు ప్రోత్సాహం ఇవ్వరని ఆశిస్తున్నాను. ఆహార ధాన్యాలపై అమ్మకంపన్ను దళారీలనుండి వసూలు చేయబడుతోంది. పన్ను తగ్గించిపాతళారుల సంఖ్య పెరిగిన ధరలు హెచ్చుతాయని పన్నును వుంచి నప్పటికీ దళారుల సంఖ్యను తగ్గించటం మంచిదని ముఖ్యమంత్రి అన్నారు.

డిటెన్షన్ పద్ధతి పునరుద్ధరణ

శ్రీ గొతు లచ్చన్నగారి తీవ్ర విమర్శ

మదరాసు, అక్టోబరు 24: "విద్యార్థుల మానసిక నైతికౌన్నత్యానికి ప్రబలప్రతిబంధకంగావున్నదని భావించి రద్దుచేసిన డిటెన్షన్ పద్ధతిని మరల అమలుజరుపుట శోచనీయం?" అని మదరాసులెజిస్లేజరు కృషికర్‌లోక్ పార్టీనాయకుడు శ్రీ గొతు లచ్చన్న గారు నేడొక ప్రకటన చేశారు.

"అమోఘమైన కృషి, బ్రహ్మాండమైన పోరాటంద్వారా సాధించుకున్న సౌకర్యమును తీసివేయటం ప్రశాంతంగ విద్యావ్యాసంగాలలో నిమగ్నులైవున్న విద్యార్థులలో అనవసరమైన ఆందోళన, అలజడి, అశాంతి కలిగించడం అవుతుందనీ ఈ చర్య స్వవచనవ్యాఘాతము, ఆత్మదివాళికంయని" కూడ శ్రీ లచ్చన్నగారు ప్రకటనలో పేర్కొన్నారు.

నూలు దిగుమతిపై నిర్బంధాలు

శ్రీ యం. సోమప్పగారి ప్రకటన

మదరాసు, అక్టోబరు 24: మదరాసు రాష్ట్ర చేనేత సహకార సంఘ అధ్యక్షుడు శ్రీ మాచాని సోమప్పగారు ఈక్రింది ప్రకటన చేశారు: "దిగుమతుల విషయంలో ఇండియా ప్రభుత్వం నిర్బంధాలు విధించిన వస్తువులలో నూలు ఒకటి. దేశీయ నూలుకంటె దిగుమతి అయ్యే సన్ననూలు అతి సన్ననూలు చవక అవుటవలన చేనేతకు చాల ఉపయోగంగ వుంటోంది. ఇటీవలి దిగుమతి నిర్బంధాలవల్ల 10 పౌనుల సన్ననూలు కట్టకు రు 2 లు ధర పెరిగింది. అసలు జీవనోపాధికే తంటాలు పడుతున్న చేనేత పారిశ్రామికులు సుజూరీలనుండి ఈ తేడాను భరించవలసి వస్తున్నది. కనుక చేనేత వారు వాడే నూలు వరకైనా దిగుమతి నిర్బంధాలను సడలించి కష్ట పరిస్థితులలో వున్న చేనేత వారిని ఆదుకోవలసిందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. నిర్బంధాలు అవసరమయ్యే ఎడల ఈజిప్టు, అమెరికా ప్రత్తిధరలకు అనుసరణముగ ఇండియన్ మిల్లులు తయారు చేసే సన్న, అతిసన్న నూలు ధరలను తగ్గించాలని సూచిస్తున్నాను. ఇందువలన చేనేతవారికి కొంత సహాయం లభించవచ్చును. వెంటనే ఈరెంటిలో ఏదోఒకటి చేయనిఎడల సన్నము, అతిసన్న బట్టలు నేసేవారి వదినపడి నానా బాధలు అనుభవించవలసివస్తుంది. ప్రతి నిరుండేకచకుండా జపాన్, ఇంగ్లండు దేశాలు ఇండియాలో నూలును, ఇండియన్ మిల్లులు తయారుచేసిన నూలుధరకంటె చవకగ అమ్ముగలుగుతున్న సంగతి ఇండియా ప్రభుత్వానికి తెలిసిందే. ఈ పరిస్థితులలో స్థానిక చవకరకం పత్తితో తయారుచేసే నూలును ఇండియన్ మిల్లులు కనీసం విదేశీనూలు ధరతో సమానంగ విక్రయించలేకుండా ఎం- వున్నాయో అర్థం లేకుండా వుంది"

అంగరలో అన్నదానం

అంగర, అక్టోబరు 20: ఈ గ్రామ యువజన సంఘం వారు గ్రామస్థుల సహాయంతో విజయదశమినుంచి దీపావళివరకూ 21 రోజులు పేదలకు అన్నదానం చేశారు. రోజూ 200 మందికి పులుసు, అన్నమూ పెట్టారు. 150 మంది ఇందుకు దానధర్మాలు చేశారు. 15 మంది కార్యకర్తలు ఈ కార్యభారం వహించారు. వీరందరికీ యువజనసంఘ అధ్యక్షుడు తోరాటి విశ్వేశ్వరరావుగారు కృతజ్ఞత తెలుపుతున్నారు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, Madras.

రేడియో

ఆదివారం, అక్టోబరు 26వ తేదీ

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥, 7-15 మదరాసు (బి) వలె, 7-30 మద్రాసు (ఎ) వలె, 8 ఆంగ్లమున వా॥.

మ॥ 1 మద్రాసు వలె, 1-30 మదరాసు (ఎ) వలె, 1-40 హిందీలో వా॥, 1-50 తెలుగున వా॥, 4 బొమ్మరిల్లు.

సా॥ 5-30 అణిచిళ్లబాలా త్రిపురసుందరమ్మ. వీణ, 5-50 వి. శ్రీనివాసన్, 6-10 స్థానిక ప్రకటనను, వాతావరణం, 6-15 గీతావళి: పి. కామేశ్వరి 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7 తెలుగున వా॥, 7-30 విసుబీథి: వినోద కార్యక్రమను, ప్రకృతి చిత్రణ సంగ్య (సంగీత రూపకము) కర్తవ్యం: నాటిక: రచన: కొమ్మూరి వేణుగోపాలరావు: ఆమె: రి కోగ్గుల శ్రీ కూర్చిన రూపకము, 8 వి. శ్రీనివాసన్ (గాత్రం), 8-30 అణిచిళ్ల బాలా త్రిపురసుందరమ్మ, వీణ, 9 ఆంగ్లమున వా॥, 9-15 వాద్య సంగీతం (రి), 9-30 గీతావళి: పి. కామేశ్వరి (రి), 9-4 శాస్త్రీయసంగీతం (ఢిల్లీనుంచిరిలే)

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం, 7-15 తమిళమున వా॥, 7-30 ఉదయ గానము (రి), 8 ఆంగ్లమున వా॥.

మ॥ 1 డి. కె. జయరామన్ (గాత్రం), 1-30 గీతిమంజరి (రి), 1-40 హిందీలో వార్తలు, 1-50 గానమంజరి (రి) 2-0 తమిళమున వా॥ 2-10 గానమాలిక (రి) 2-30 గీతికా సుచ్చం 3-0 'రాణి' తమిళటాకీ రేడియో సంక్షిప్తచిత్రం 4-0 కథాకళి పదాలు (మళయాళం) 4-15 రిటర్న్ జర్నీ (కన్నడ నాటిక) 4-30 హాండెల్ మాన్యుయల్ ఆర్గన్ వాద్యం.

సా॥ 5-30 పాలయూర్ కనకసభాపతి అయ్యర్ 6-0 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణం (ఆంగ్లం) 6-15 గోమట్టితో శాంతకుమారి (గాత్రం) 6-45 కె. అరవముదక్ (గాత్రం) 7-15 తమిళమున వా॥ 7-30 గీతమంజరి (రి) 7-45 మదరాసు (బి) వలె 9-0 ఆంగ్లమున వా॥ 9-15 చిత్తూర్ గోపాలకృష్ణన్ రదియో 5 9-45 పాశ్చాత్య సంగీతం (రి).

మద్